జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 75 విశాఖపట్నం మంగళవారం 30 నవంబరు 2021 8 పేజీలు వెల : 5.00

## ఒమ్రికాన్ ఎఫెక్ట్..
# వ్యాక్సినేషన్‌ను ఉధృతం చేయాలి

అమరావతి,నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్, వైద్య, ఆరోగ్యశాఖపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కోవిడ్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ప్రబలుతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు సీఎం జగన్. ముఖ్యమంత్రి ఆదేశాలు..

అధికారులు వ్యాక్సినేషన్‌ను మరింత ఉధృతంగా చేయాలి..కేంద్రం నుంచి వస్తున్న



వ్యాక్సిన్స్‌ను వీలైనంత త్వరగా వినియోగించాలి.

వ్యాక్సినేషన్‌ను ఎంత త్వరగా పూర్తి చేయగలుగుతారనేది మీ ముందున్న టాస్క్. టార్గెట్ పెట్టుకుని మరీ వ్యాక్సినేషన్ చేయండి.

అందరూ కూడా మాస్క్‌లు ధరించేలా చర్యలు తీసుకోవడమే కాక జనాలు గుమిగూడకుండా చూడాలి.

మాస్క్ విషయంలో మళ్లీ డ్రైవ్ చేయండి, గతంలో ఉన్న నిబంధనలు అమలుచేయండి.

క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే జరగాలి.. డోర్ టూ డోర్ వ్యాక్సినేషన్, ఫీవర్ సర్వే రెండూ చేయండి.

ఆక్సీజన్ పైప్‌లైన్లు సరిగ్గా ఉన్నాయా.. లేవా.. డాక్టర్లు అందుబాటులో ఉన్నారా లేదా చూసుకోండి.

గతంలో కోవిడ్ చికిత్సకోసం వాడుకున్న అన్ని ఆసుపత్రులలో సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా.. లేవా.. సరిచూసుకోండి.

ఎంప్యానల్ (మిగతా 2లో..)

## రాజ్యసభలో 12మంది ఎంపీలపై..
# సస్పెన్షన్ వేటు!



దిల్లీ,నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే పలువురు విపక్ష ఎంపీలకు రాజ్యసభలో గట్టి షాక్ తగిలింది. గత వర్షాకాల సమావేశాల్లో సభలో అనుచితంగా, హింసాత్మక ధోరణితో ప్రవర్తించినపలువురు ఎంపీలపై రాజ్యసభ క్రమశిక్షణా చర్యల కింద వేటు వేసింది. ఈ మేరకు కాంగ్రెస్ సహా పలు పార్టీలకు చెందిన 12మంది ఎంపీలను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. ప్రస్తుతం ప్రారంభమైన ఈశీతాకాల సమావేశాలు ముగిసేవరకూవారిపై సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. సస్పెండ్ అయిన ఎంపీల్లో కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు ఆరుగురు ఉండగా..శివసేన, తృణమూల్ కాంగ్రెస్ నుంచి చెరో ఇద్దరు, సీపీఐ, సీపీఎం నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు.

**సస్పెండ్ అయిన 12మంది సభ్యులు వీరే..**

ఫూలోదేవి నేతం (కాంగ్రెస్), ఛాయా వర్మ (కాంగ్రెస్), రిపున్ బోరా (కాంగ్రెస్), రాజామణి పటేల్ (కాంగ్రెస్), అఖిలేశ్ ప్రసాద్ సింగ్ (కాంగ్రెస్), సయ్యద్ నాసిర్ హుస్సేన్ (కాంగ్రెస్), డోలా సేన్ (తృణమూల్), శాంతా ఛత్రీ (తృణమూల్), (మిగతా 2లో..)

## నెల్లూరు జిల్లాలో కుంభవృష్టి

నెల్లూరు: నెల్లూరు జిల్లాలో ఆది,సోమవారాల్లో కురిసిన కుంభవృష్టికి జనజీవనం స్తంభించిపోయింది. గడచిన 48 గంటల్లో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు కలుజులు పారుతున్నాయి. ఒకటి రెండు చెరువులకు గండ్లు పడగా, తెగిపోయే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో ఒకటి రెండు చెరువులకు అధికారులే గండ్లు కొట్టారు. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న కారణంగా పలు గ్రామీణ రూట్లకు సంబంధించిన 200 ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఆదివారం ఒక్కరోజే ఆర్టీసీకి రూ.30 లక్షలు నష్టం వాటిల్లింది. చెన్నై జాతీయ రహదారిపై గూడూరు ఆదిశంకర కాలేజీ వద్ద వరద ప్రవహించడంతో వాహనాలు కిలోమీటర్ల దూరం ఆగిపోయాయి.

## దేశ ప్రయోజనాల కోసం శాంతియుతంగా..
# చర్చించుకుందాం: మోడీ
## ప్రభుత్వం ప్రతి అంశంపై చర్చకు సిద్ధం..

దిల్లీ,నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంటులో అన్ని ప్రశ్నలను ఎదుర్కొని, సమాధానం చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. అయితే సభ గౌరవాన్ని, సభాపతి సమగ్రతను, హుందాతనాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని మోడీ మీడియతో మాట్లాడారు. ప్రతి ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు, శాంతి నెలకొనాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. దేశంలోని ప్రతి సామాన్య పౌరుడు



ఈ పార్లమెంటు సమావేశాలు గమనిస్తారని, వారి మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంటు దేశ ప్రయోజనాల కోసం చర్చలు జరపాలని, దేశాభివృద్ధి కొరకు కొత్త మార్గాలను కనుగొనాలని ప్రధాని అన్నారు. ఈ పార్లమెంటు సభా కార్యకలాపాలు సజావుగా జరగాలని కోరుకుంటున్నట్లు మోడీ తెలిపారు. ఈ సమావేశాల్లో సకారాత్మక కృషి జరగడం ముఖ్యమని చెప్పారు. పార్లమెంటులో చర్చించాలని, (మిగతా 2లో..)

## డాలర్ శేషాద్రికి నేడు తిరుపతిలో అంత్యక్రియలు

తిరుపతి: డాలర్ శేషాద్రి కి నేడు తిరుపతిలో అంత్యక్రియలు జరగనున్నాయి. వైజాగ్ నుంచి ఆయన పార్థివదేహం సోమవారం అర్ధరాత్రి తర్వాత తిరుపతికి చేరుకోనుంది. మంగళవారం ఉదయం ప్రజల సందర్శనార్థం తిరుపతిలోని సిరిగిరి అపార్ట్‌మెంట్‌లో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 2-3గంటల మధ్య తిరుపతి గోవిందధామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ డాలర్ శేషాద్రికి నివాళులర్పించేందుకు తిరుపతికి రానున్నారు. శేషాద్రి నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి, మధ్యాహ్నం 2గంటలకు తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు.



## కర్ణాటక ముఖ్యమంత్రిని మళ్లీ మార్చనున్న బీజేపీ!

బెంగళూరు,నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: కర్ణాటక ముఖ్యమంత్రిని మరోసారి మార్చనున్నట్లు ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత కేఎస్ ఈశ్వరప్ప అన్నారు. అయితే ఆ ముఖ్యమంత్రి ఎవరో కూడా ఆయనే చెప్పారు. కర్ణాటక మంత్రి మురుగేష్ నిరాని తొందరలోనే సీఎం అవుతారని, అయితే ఇది ఎప్పుడు జరుగుతుందనేది తాను స్పష్టంగా చెప్పలేనని అన్నారు. బస్వరాజ్



బొమ్మై కేబినెట్‌లో కేఎస్ ఈశ్వరప్ప గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నారు. ఇక నిరాని భారీ, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్నారు. (మిగతా 2లో..)

## ఏపీ బీజేపీ కోర్ కమిటీ ప్రకటన

అమరావతి: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కోర్ కమిటీని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటించారు. (మిగతా 2లో..)

## ఇతర దేశాలకూ కొవాగ్జిన్.. ఎగుమతులు ప్రారంభించిన భారత్ బయోటెక్




హైదరాబాద్ నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ సంస్థ కరోనా వ్యాక్సిన్ కొవాగ్జిన్ ఎగుమతులను ప్రారంభించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న విదేశీ ఆర్డర్ల ఎగుమతిని ఈ నెలలో చేపట్టినట్లు భారత్ బయోటెక్ సోమవారం వెల్లడించింది. డిసెంబర్‌లో ఎగుమతిని మరింతగా పెంచుతామని ఫార్మా కంపెనీ తెలిపింది. ఇప్పటికే కొవాగ్జిన్ అత్యవసర వినియోగానికి చాలా దేశాలు అనుమతి ఇచ్చాయని ఈ నేపథ్యంలో డిసెంబర్ నెలలో వాటికి కూడా ఎగుమతులు ప్రారంభించనున్నట్లు భారత్ బయోటెక్ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవలనే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొవాగ్జిన్ అత్యవసర వినియోగానికి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అనంతరం అగ్రరాజ్యం అమెరికా సహా పలు దేశాలు కొవాగ్జిన్‌కు అనుమతినిచ్చాయి. దీంతోపాటు.. ఆయా దేశాలకు కొవాగ్జిన్ సరఫరా చేయాలంటూ భారత్ బయోటెక్ కంపెనీకి ఆర్డర్లు సైతం వచ్చాయి. దీనిలో భాగంగా భారత్ బయోటెక్ కంపెనీ వ్యాక్సిన్ల ఎగుమతులను ప్రారంభించింది. డిసెంబర్ నెలలో చాలా దేశాలకు ఎగుమతులు చేయనున్నట్లు భారత్ బయోటెక్ వెల్లడించింది. కోవాగ్జిన్ ఎగుమతులకు అనుమతులు మంజూరు చేసిన భారత ప్రభుత్వానికి భారత్ బయోటెక్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపింది. కరోనా మహమ్మారిపై అంతర్జాతీయంగా జరుగుతున్న పోరాటంలో కొవాగ్జిన్ వ్యాక్సిన్ కీలకంగా మారిందని భారత్ బయోటెక్ తెలిపింది.

Master Key TV
(Ambedkar TV Channels)
మీ నియోజకవర్గంలో టీవీ ఛానల్ కు మీరే ఓనర్ కావాలనుకుంటున్నారా..?
అయితే రండి.... మాస్టర్ కి టీవీ ఛానల్ పిలుస్తోంది
ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికారం సాధించాలంటే అంబేడ్కర్ భావజాలంతో పనిచేసే సోషల్ లీడర్స్ ( BC,SC,ST, అభ్యుదయ వాదులు,దళిత రత్నం)కు, నియోజకవర్గం ప్రజలతో మమేకమై ఎవరైతే అవినీతి, అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తారో..
అట్టి వారికి .... మాస్టర్ కి టీవీ (అంబేడ్కర్ TV ) ఛానల్ అవకాశం కల్పిస్తుంది
అసెంబ్లీ కంటెంట్ ఓనర్/ కోఆర్డినేటర్ గా నియామకం అయితే వచ్చే లాభాలు:
1. మీ ఆలోచనలకు అక్షరరూపంమిచ్చి మీ ఆశయాలకు అనుగుణంగా మీ నియోజకవర్గంలో మీ గొంతును బలంగా వినిపించే అవకాశం కల్పిస్తున్నాం.
2. కంపెనీ ఐడి ఇవ్వబడును.
3. ఛానల్ లోగో ఇవ్వబడును.
4. 30,000/- పారితోషకం ఇవ్వబడును. (for Financial year calendar only)
5. రిపోర్టర్స్ కు 30,000/- పారితోషికం ఇవ్వబడును.(for Financial year calendar only)
6. 1000 క్యాలెండర్స్ ఇవ్వబడును.
7. సంవత్సర కాలంపాటు రోజుకు ఒక వార్త ప్రచారం చేయబడును.
8. ఒక సంవత్సర కాలంపాటు మా చానల్ తరపున ఆ నియోజకవర్గం మీద వార్తా హక్కును కల్పించబడును.
9. రిపోర్టర్ ను అపాయింట్ చేసుకునే అధికారం ఇవ్వబడును.
10. మీరు అపాయింట్ చేసిన రిపోర్టర్ కి యాడ్స్ మీద 25% ప్యాకేజీ అయితే 40% కమిషన్ ఇవ్వబడును.
11. రిపోర్టర్ చేసిన బిజినెస్ మీద మీకు10% కమిషన్ ఇవ్వబడును.
అసెంబ్లీ కంటెంట్ ఓనర్/ కోఆర్డినేటర్ గా నియామకం అయితే చేయవలసిన విధులు:
2,52,000/- విలువచేసే ఫైనాన్షియల్ ఇయర్ క్యాలెండర్ చేయవలెను.

## కర్ణాటక ముఖ్యమంత్రిని మళ్లీ మార్చనున్న బీజేపీ!

(మొదటి పేజీ తరువాయి)

కొద్ది రోజుల క్రితమే బీఎస్ యడియూరప్పను కర్ణాటక ముఖ్యమంత్రిగా తప్పించి ఆ స్థానంలో బొమ్మైని కూర్చోబెట్టిన బీజేపీ అధిష్టానం తాజాగా మరోసారి మార్పుకు సిద్ధమైనట్లు కేఎస్ మాటలు స్పష్టం చేస్తున్నాయి. "మా నాయకుడు నిరాని తొందరలోనే కర్ణాటకకు ముఖ్యమంత్రి అవుతారు. అయితే బస్వారాజ్ బొమ్మై ఎప్పుడు వైదొలగుతారని కానీ నిరాని సీఎం ఎప్పుడు అవుతారని కానీ స్పష్టంగా చెప్పలేను. కానీ నిరాని తొందరలోనే ముఖ్యమంత్రి అవుతారు. ఆయనకు ముఖ్యమంత్రి అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి. అంతే కాకుండా రాష్ట్రంలో వెనుకబడిన తరగతికి చెందిన వర్గాల సంక్షేమం కోసం ఆయన ముఖ్యమంత్రి కావాల్సి ఉంది" అని కేఎస్ ఈశ్వరప్ప అన్నారు. యడియూరప్పకు అత్యంత సన్నిహితుడిగా పేరు ఉన్న కేఎస్ ఈశ్వరప్ప ప్రస్తుత బొమ్మై కేబినెట్‌లోనూ మంత్రిగా ఉన్నారు. అయితే బొమ్మై సీఎం అయిన తర్వాత డిప్యూటీ సీఎం కేఎస్‌కే వస్తుందని ప్రచారం జరిగినప్పటికీ అసలు డిప్యూటీ సీఎం పదవిని ఎవరితో భర్తీ చేయకపోవడం గమనార్హం.

## ఏపీ బీజేపీ కోర్ కమిటీ ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీలో సోము వీర్రాజు, పురంధేశ్వరి, కన్నా లక్ష్మినారాయణ, సత్యకుమార్‌లు సభ్యులుగా ఉన్నారు. ఎంపీలు సీఎం రమేష్, సుజనా చౌదరి, టీజీ వెంకటేష్ , జీవీఎల్ నరసింహారావులను కూడా సభ్యులుగా నియమించింది. కోర్ కమిటీలో మధుకర్, మాధవ్, జయరాజు, చంద్రమౌళి, రేలంగి శ్రీదేవిలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా శివప్రకాష్‌ను నియమించింది.

## సస్పెన్షన్ వేటు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రియాంకా చతుర్వేది (శివసేన), అనిల్ దేశాయ్(శివసేన), బినోయ్ విశ్వం (సీపీఐ), కరీం (సీపీఎం)

**మంగళవారం కు సభ వాయిదా**

మరోవైపు, రాజ్యసభలో తొలిరోజేవిపక్షాల ఆందోళనలపర్వం కొనసాగింది. సాగుచట్టాల రద్దుకు సంబంధించిన బిల్లుపై విపక్షాలు చర్చకు పట్టుబట్టడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను కొనసాగించడం కష్టమని భావించిన రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు సభను రేపటికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కుమారుడి జన్మదిన వేడుకలు



చీరాల(ఒంగోలు) : చీరాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ కుమారుడు, ఆమంచి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. పందిళ్లపల్లిలోని కృష్ణమోహన్ నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో, జరిగిన ఈ వేడుకల్లో వెంకటేశ్వర్లు బర్త్ డే కేక్ కట్ చేశారు. ఆమంచి దంపతులతోపాటు, బంధువులందరూ కూడా, వెంకటేశ్వర్లును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు, ఆమంచి అభిమానులు పలువురు వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందడిగా ఈ జన్మదిన వేడుకలు జరిగాయి.

## 30న ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరం

**రోటరీ క్లబ్ క్షీరపురి ఆధ్వర్యంలో, గుంటూరు ఒమేగాహాస్పిటల్ వారి సహకారంతో వైద్యశిబిరం**

**శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో జరుగనున్న క్యాన్సర్ వైద్య శిబిరం**



చీరాల(ఒంగోలు) : ప్రముఖ క్యాన్సర్ హాస్పిటల్ గుంటూరు ఒమేగా హాస్పిటల్ వారి సహకారంతో, రోటరీ క్లబ్ క్షీరపురి ఆధ్వర్యంలో, 30వ తారీఖున మంగళవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో, క్యాన్సర్ వైద్య శిబిరం జరుగునని, రోటరీ క్లబ్ క్షీరపురి ప్రెసిడెంట్ డాక్టర్ తాడివలస దేవరాజు, సెక్రెటరీ నన్నపనేని రామకృష్ణ తెలిపారు. ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి సంబంధించినటువంటి పోస్టర్ను , శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో, చీరాల రోటరీ క్లబ్ క్షీరపురి ప్రెసిడెంట్ డా.తాడివలస దేవరాజు , సెక్రెటరీ నన్నపనేని రామకృష్ణ విడుదల చేశారు. ఈ వైద్య శిబిరంలో గుంటూరు ఒమేగా హాస్పిటల్ నుండి ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నాగకిషోర్, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మహతి పాల్గొంటారు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత వైద్యశిబిరంలో, ఆడవారికి రొమ్ములోగడ్డలను గుర్తించేందుకు 5000విలువచేసే "మెమోగ్రామ్ పరీక్ష" మరియు గర్భకోశ క్యాన్సర్ నిర్ధారణపరీక్షలు,ఎక్రే పరీక్షలు చేయబడును. పరీక్షలకు పేరు నమోదు చేయించుకోవలెనని,తెల్లకార్డు,ఇ.హెచ్.ఎస్, జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ ఉన్న వారికి, క్యాన్సర్ సంబంధించినటువంటి శస్త్రచికిత్సలు, ట్రీట్మెంట్ డాక్టర్ వైఎస్సార్ "ఆరోగ్యశ్రీ" ద్వారా, గుంటూరు ఒమేగాహాస్పిటల్ నందు ఉచిత వైద్యసేవలు అందించబడునని,మరిన్ని వివరాలకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్, చీరాల,సెల్ 9000 808 198, 9000 808 343 సంప్రదించాలని, రోటరీ క్లబ్ క్షీరపురి ప్రెసిడెంట్ డాక్టర్ తాడివలస దేవరాజు, సెక్రెటరీ నన్నపనేని రామకృష్ణ తెలిపారు.

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం కావాలి: కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్,



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్, సోమవారం అధికారులతో కలిసి నిర్వహించిన స్పందన కార్యక్రమములో ప్రజల నుండి అందిన అర్జీలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తక్షణమే క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి పరిష్కరించవలెనని ఆదేశించారు. సదరు పరిష్కారము సంతృప్త స్థాయిలో ఉండవలెనని అర్జీదారులకు సదరు సమస్యలపై తీసుకొనిన చర్యల వివరాలను సహేతుకముగా వివరించవలెనని అధికారులను ఆదేశించారు. కాగా నేటి స్పందన కార్యక్రమములో అదనపు కమిషనర్ (జనరల్) 2, ఇంజనీరింగ్ 5, పట్టణ ప్రణాళిక – 6, పబ్లిక్ హెల్త్ 8, యు.సి.డి విభాగం 2, ఎస్టేట్ విభాగం 1 మొత్తం 24 అర్జీలు స్వీకరించుట జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) డా.జె.అరుణ, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) యు.శారదాదేవి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.జి.గీతాభాయి, సిటి ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాలలో స్పందన లో 10 అర్జీలు స్వీకరించిన జోనల్ కమిషనర్లు.సర్కిల్ కార్యాలయాలలో జోనల్ కమిషనర్లు స్పందన కార్యక్రమము నిర్వహించగా సర్కిల్ 1 కార్యాలయంలో ఇంజనీరింగ్ –1, సర్కిల్ – 2 కార్యాలయంలో ఇంజనీరింగ్ –3 అర్జీలు మరియు సర్కిల్ 3 కార్యాలయంలో ఇంజనీరింగ్ –4, పబ్లిక్ హెల్త్ 2 సంబందించి మూడు సర్కిల్ కార్యాలయాలలో మొత్తం 10 అర్జిలను జోనల్ కమిషనర్లు స్వీకరించారు.

# వ్యాక్సినేషన్‌ను ఉధృతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రులలో వసతులు సరిగా ఉన్నాయా లేదా చూసుకోండి.

క్వారంటైన్ సెంటర్స్, కోవిడ్ కేర్ సెంటర్స్, కోవిడ్ కాల్ సెంటర్‌లను తిరిగి పరిశీలించండి.

ఏ అనారోగ్య సమస్య ఉన్నా 104కు కాల్ చేస్తే వైద్యం అందుబాటులో ఉండాలి.

జిల్లా స్థాయిలో కలెక్టర్‌లను, లైన్ డిపార్ట్‌మెంట్‌లను సిద్ధం చేయండి.

**అవగాహన, అప్రమత్తత రెండూ ముఖ్యం...**

మాస్క్‌కు సంబంధించిన గైడ్ లైన్స్ వెంటనే ఎన్‌ఫోర్స్ చేయండి.

వ్యాక్సినేషన్ విషయంలో దూకుడుగా ఉండడం చాలా ముఖ్యం.

డిసెంబర్ నెలాఖరికల్లా రెండు కోట్ల డోసుల వ్యాక్సినేషన్ పూర్తిచేయాలన్న టార్గెట్ పెట్టుకోండి, వ్యాక్సినేషన్‌లో వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి:

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సీజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్స్ మాక్ డ్రిల్ చేసుకోవాలని అధికారులకు సూచన, ఎండ్ టూ ఎండ్ అన్నీ కూడా ముందుగా చెక్ చేసుకోవాలి.

హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లలో స్పెషల్ మెడికల్ టీమ్స్‌ను ఏర్పాటుచేసి ఏపీకి వచ్చే వారిని ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయాలి.

ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లు మాత్రమే చేయండి, ర్యాపిడ్ టెస్ట్‌లు వద్దు.

టెండర్లు పూర్తయిన మెడికల్ కాలేజీలకు వెంటనే అగ్రిమెంట్‌లు పూర్తిచేయండి.

**దేశవ్యాప్తంగా కోవిడ్ పరిస్థితులు వివరించిన అధికారులు**

ఏపీలో రికవరీ రేట్ 99.20 శాతం, పాజిటివిటీ రేట్ 0.64 శాతం, రోజుకు యావరేజ్‌గా 197 కేసులు నమోదు, యాక్టివ్ కేసులు 2,140 ఉన్నాయి.

104 కు కాల్స్ కూడా తగ్గిపోయాయని వెల్లడించారు.

థర్డ్ వేవ్ వస్తే ఎదర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నమన్నారు.

అవసరమైన ఆక్సీజన్ కాన్సన్‌ట్రేటర్స్ అందుబాటులో ఉంచామన్న అధికారులు, ఆక్సీజన్ డీ టైప్ సిలెండర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

100 బెడ్స్ పైగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు 82.. వ్యాక్సినేషన్ ఒక డోస్ పొందిన వారు 87.43 శాతం.. రెండు డోస్‌లు పొందిన వారు 62.19 శాతం మంది ఉన్నారు.

డిసెంబర్, జనవరి కల్లా అందరికీ రెండు డోస్‌లు వ్యాక్సినేషన్ పూర్తిచేస్తాం.

**ఒమిక్రాన్‌పై ఏమన్నారంటే..**

ఒమిక్రాన్ వేరియంట్‌లో మరింతగా మ్యుటేషన్స్ జరుగుతున్నందువల్ల చాలా వేగంగా విస్తరిస్తుందని.. ఇది విస్తరిస్తున్న దేశాల గురించి అధికారులు వివరించారు.

ఈ వేరియంట్ పై వివిధ దేశాల్లో అధ్యయనం జరుగుతుందని వెల్లడించారు.

ఈ వేరియంట్‌ను కనుగోవాలంటే జీనోమిక్ సీక్వెన్స్ కోసం ప్రతీ రోజూ 15 శాతం శాంపిల్స్ సీసీఎంబీకు పంపుతున్నామని అధికారులు తెలిపారు.

కేంద్రం చెబుతున్నట్లుగా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

సౌత్ ఆఫ్రికా, బోట్స్‌వానా, హంగ్‌కాంగ్ నుంచి వస్తున్న వారిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు.

12 దేశాల నుంచి వస్తున్న ప్రయాణికులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కేంద్రం సూచించిందన్నారు అధికారులు.

త్వరలోనే విజయవాడలో జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్ అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

విదేశాల నుంచి వస్తున్న వారిలో పాస్‌పోర్ట్‌లో ఏపీ అడ్రస్ ఉన్న వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టామన్నారు అధికారులు.

ఉప ముఖ్యమంత్రి (వైద్య,ఆరోగ్యశాఖ) ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్ శర్మ, వైద్య,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి(కోవిడ్ మేనేజ్‌మెంట్, వ్యాక్సినేషన్) ఎం.రవిచంద్ర, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి.కృష్ణబాబు, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, 104 కాల్ సెంటర్ ఇంచార్జి ఏ.బాబు, ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, వైద్య,ఆరోగ్యశాఖ కార్యదర్శి జీఎస్.నవీన్ కుమార్, ఆరోగ్యశ్రీ సీఈవో వి.వినయ్ చంద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి.మురళీధర్ రెడ్డి, ఏపీవీవీపీ కమీషనర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ (డ్రగ్స్) రవిశంకర్, ఇతర ఉన్నతాధికారులు హాజరు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే స్వర్గీయ డాక్టర్ లలిత లక్ష్యం



చీరాల(ఒంగోలు) : ప్రతి ఒక్క పేదవానికి ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, స్వర్గీయ డాక్టర్ లలిత చిక్కాల అహర్నిశలు శ్రమించారని, డాక్టర్ సి.ఎన్. ఫ్రెడ్రిక్ స్పష్టం చేశారు. బేర్ క్రిస్టియన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో,ప్రతి సంవత్సరం నిర్వహించే మెగా దంత వైద్య శిబిరం, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, డాక్టర్ లలిత చిక్కాల ద్వితీయ వర్ధంతి సందర్భంగా,ఏర్పాటుచేసిన ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య సేవలు పొందిన పేదవారి మోములోని సంతోషంలో, డాక్టర్ లలిత చిరునవ్వు కనిపిస్తుందని, స్వర్గీయ డాక్టర్ లలిత చిరునవ్వు కనిపిస్తోందని, ఆయన ఉద్వేగభరితంగా అన్నారు. అనంతరం స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించిన, వైద్యులను ప్రత్యేకంగా అభినందించి,, వారికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు,ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు.తొలుత వైద్య శిబిరాన్ని హాస్పిటల్ సిఈఓ సి.ఎన్.ఫ్రెడ్రిక్ ప్రారంభించి, అనంతరం కరోనానిబంధనలు పాటిస్తూ, అత్యంతజాగ్రతలతో, స్టేరైల్ కండిషన్‌లో ప్రొసీజర్లు తో, వైద్య సేవలు అందించారు. చికిత్స అనంతరం, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్యశాల ఎ.వో.ప్రకాష్ వైద్య సేవలను, ఏర్పాట్లను పర్యవేక్షించారు.హాజరైన రోగులు, వారి సహాయకులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



## సిటిజన్ అవుట్ రీచ్ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతి నెల చివరి వారంలో జరుగు సిటిజన్ అవుట్ రీచ్ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది, వార్డ్ వాల%శీ%టిర్లు తప్పక వారికి సంబందించిన క్లస్టర్ ల యందు క్షేత్ర స్థాయిలో ప్రతి కుటుంబాన్ని కలసి ప్రభుత్వ సంక్షేమ పథకములు, ప్రజా సేవలు వంటి వాటిపై తగు అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. నేడు మరియు రేపు సిబ్బంది వారికి కేటాయించిన క్లస్టర్ లలో అవుట్ రీచ్ కార్యక్రమము పకడ్బందీగా పూర్తి చేయునట్లుగా సంబందిత ఇన్ ఛార్జ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. నేడు నగరంలోని 286 సచివాలయాల పరిధిలో సిటిజన్ అవుట్ రీచ్ కార్యక్రమము నిర్వహించారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకముల క్యాలెండర్ ప్రకారం ఏయే నెలలో ఏయే పథకాలు అమలు అవుతాయనే విషయాలను మరియు సేవల వివరములు, సమస్యల పరిష్కారము కొరకు సంప్రదించవలసిన సచివాలయ సిబ్బంది ఫోన్ నెంబర్లను తెలియచేసినారు.

## ప్రాథమిక వైద్యశాల లకు ఆక్సిజన్ కాన్సెంట్రేట పరికరాలు అందజేత



పొన్నూరు నవంబర్29 (ప్రజాపాలన ప్రతినిధి) కోవిడ్ బారినపడిన రోగులకు ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలు పోసేందుకు గుంటూరుకు చెందిన స్పందన ఫౌండేషన్ తమ దాతృత్వాన్ని చాటు కుంది దీనిలో భాగంగా మండల పరిధి మునిపల్లి, మన్నవ గ్రామాలకు ఒక్కొక్కటి చొప్పున ఆక్సిజన్ కాన్సెంట్రేట్ కిట్లును అందజేసింది. ఈ కార్యక్రమంలో మన్నవ పీహెచ్సీ వైద్యాధికారి ఝాన్సీ రాణి పాల్గొని స్పందన పౌండేషన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని ఆక్సిజన్ కాన్సెంట్రేట్ పరికరాలను అందజేస్తామని స్పందన యాజమాన్యం తెలిపారని డాక్టర్ ఝాన్సీ రాణి తెలిపారు. ఈ కార్యక్రమం లో స్పందన పౌండేషన్ యాజమాన్యం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



పొన్నూరు నవంబర్29 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు వ్యవసాయ శాఖ కేంద్ర కార్యాలయంలో గ్రామం వ్యవసాయ , ఉద్యాన వన సహాయకులు, ఎం పి ఈ ఓ, ఏ ఈ ఓ లకు సామర్థ్యం పెంపు శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నగేష్ పాల్గొని మాట్లాడుతూ రబీ సీజన్ లో వేసే మినుము, మొక్కజొన్న, పెసర పంటల యాజమాన్య పద్ధతుల గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. వరిలో మాని పండు తెగులు నివారణ చర్యలను తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏ డి ఏ హెచ్. తిరుమలదేవి అధ్యక్షత వహించారు. రేపటి నుండి మండలంలో పంట నష్టాల గణన జరుగుతుందని రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకుని ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ లతో సిద్ధంగా ఉండాలని సత్యానందం తెలిపారు.

## నెల్లూరు జిల్లాలో కుంభవృష్టి

(మొదటి పేజీ తరువాయి)

మూడు కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ కొనసాగుతోంది. ఎస్పీ సీహెచ్. విజయరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేసి పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కాని ఆదిశంకర కాలేజీ వద్ద రోడ్డు దాటడం కోసం హైవేపై గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. గడచిన 24 గంటల్లో జిల్లాలో 107.9 మి.మీ వర్షపాతం నమోదయ్యింది.

## చర్చించుకుందాం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

సభ గౌరవ, మర్యాదలను కాపాడాలని చెప్పారు. వాయిదాలు, అంతరాయాలు కాకుండా అర్థవంతమైన చర్చ జరిగిందని ఈ సమావేశాలు గుర్తుండిపోవాలని కోరుకుంటున్నట్లు ప్రధాని ఆకాక్షించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పినంత మాత్రాన పార్లమెంటు గౌరవానికి, స్పీకర్ గౌరవానికి సంబంధించి, రాబోయే రోజుల్లో దేశంలోని యువ తరానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలని మోదీ అన్నారు. బలవంతంగా పార్లమెంట్ కార్యకలాపాలను ఆపడం ప్రమాణం కాదన్నారు. "పార్లమెంటు ఎన్ని గంటలు కొనసాగింది అనేది ప్రమాణం. ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భవిష్యత్తులో పార్లమెంట్‌ను ఎలా నడపాలి, మీరు ఎంత బాగా సహకరించారు, ఎంత సానుకూలంగా పని చేశారు.. ఆ స్థాయిలోనే బేరీజు వేసుకోవాలన్నారు. పార్లమెంటు హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎంపీపైన ఉందన్నారు.

## ఇతర దేశాలకూ కొవాగ్జిన్.. ఎగుమతులు ప్రారంభించిన భారత్ బయోటెక్

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలాఉంటే దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 122 కోట్ల వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అయితే.. భారత్‌లో వ్యాక్సినేషన్‌కు అవసరమైన డోసుల నిల్వలు సరిపడా ఉండటంతో.. కేంద్ర ప్రభుత్వం సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్ వ్యాక్సిన్ల ఎగుమతికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ఉపా, ఎన్ఐఏ క్రూర చట్టాలు రద్దు చేయాలి: విజయవాడలో ప్రజాసంఘాల ధర్నా




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాజ్యాంగంలోని ప్రజాస్వామిక హక్కుల్ని కాపాడాలని కోరడం పాలకుల దృష్టిలో నేరమైపోయిందని, రాజ్యాంగ విరుద్ధమైన పాలకుల నేరాల్ని ప్రశ్నించడం రాజద్రోహంగా చూస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడేవారిని సంఘ విద్రోహ శక్తులుగా పాలకులు ముద్రవేస్తున్నారని తద్వారా కేంద్ర ప్రభుత్వం పౌర సమాజంపై యుద్ధం సాగిస్తున్నదని ఇఫ్టూ జాతీయ కార్యదర్శి పి ప్రసాద్ అన్నారు. "దేశద్రోహ" చట్టం, "చట్ట వ్యతిరేక" కార్యకలాపాల నిరోధక చట్టం( ఉపా), "జాతీయ భద్రతా" చట్టం, టెర్రరిస్టు టాస్క్ ఫోర్స్ పేరుతో ఏర్పడ్డ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) వంటి వాటికి కోరలు బిగించి ప్రజలపై యుద్ధానికి సాధనాలుగా వాడుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఇఫ్టూ, పిఓడబ్ల్యూ, పిడీఎస్యు, అరుణోదయ, సీఎల్సీ, పీకేఎస్, కెఎన్పీఎస్, విరసం, ఏఐకెఎమ్మెన్ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో నవంబర్ 29న సోమవారం ఉదయం ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ దేశ రక్షణ పేరుతో తెచ్చిన పై చట్టాలను దేశ ప్రజలపై దాడులకు ఉపయోగిస్తున్నారని, రాజ్యాంగంలోని కనీస ప్రజాస్వామిక సూత్రాలను తుంగలో తొక్కి రేపటి ఫాసిస్ట్ పాలనకి రక్తసిక్త రహదారులను నిర్మిస్తున్నారన్నారు. రాజ్యాంగం నిర్ధేశించిన పోలీసు నేర చట్టాల ప్రకారం ఎవరినైనా ఏదైనా నేరం క్రింద కేసు రిజిస్టర్ చేసి ముద్దాయిలను అరెస్టు చేయాలంటే ఆ వ్యక్తి లేదా వ్యక్తులు నేరం చేసినట్లుగా కనీసం ప్రాధమిక సాక్ష్యాలు ఆధారాలుగా ఉండాలని, తదుపరి విచారణలో ఆ సాక్ష్యాలను పోలీసులే నిరూపించాలని, కానీ ఉపా వంటి నల్ల చట్టాల్లో ప్రాధిమిక సాక్ష్యాలు లేకపోయినా జాతీయ దర్యాప్తు అధికారి ఏ వ్యక్తి లేదా వ్యక్తుల్ని నేరం చేసినట్లు భావిస్తే, వారిని ఉపా క్రింద నిర్బంధించవచ్చునన్నారు. పైగా నేరాన్ని ఆరోపించిన దర్యాప్తు అధికారికి నేరాన్ని నిరూపించే బాధ్యత లేదని నిందితులే తాము నేరం చేయలేదని రుజువు చేసుకోవాలని అప్పటికే రిమాండ్ ఖైదులో ఉన్న ముద్దాయిలకు ఇది ఎంతమాత్రం సాధ్యం కాదని అన్నారు. చార్జీషీటు దాఖలుకి కాలపరిమితిని 90 నుండి 180 రోజులకు పెంచినా ఏళ్ల తరబడి బెయిలు రాకుండా ఛార్జిషీటు దాఖలు చేయడం లేదన్నారు. ఇదో కొత్త తరహా క్రూర శిక్షా విధానమని, నేరం రుజువు చేసి శిక్షించడం పాత విధానమని, రుజువు చేసే అవసరం లేకుండా ఏళ్ల తరబడి జైళ్ళల్లో నిర్బంధించడం కొత్త శిక్షావిధానమన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కులకు విరుద్ధమని గుర్తుచేశారు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిన విధంగానే పై నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు వీటికి వ్యతిరేకంగా ప్రజాస్వామికవాదులంతా పోరాడాలని పిలుపు ఇచ్చారు. సీఎల్సీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా, ప్రజాస్వామ్య విరుద్ధంగా మోడీ ప్రభుత్వం ఈ క్రూర చట్టాల ద్వారా వివిధ వర్గాల ప్రజా ఉద్యమాల్ని, పౌర ప్రజాస్వామిక ఉద్యమాల అణిచివేతకి పూనుకుంటున్నదని, అన్యాయాల్ని ప్రశ్నిస్తే, ఎవరైనా ఒకటే! అది విశ్వవిద్యాలయ ఆచార్యులైనా, విద్యార్థులైనా, జర్నలిస్తులైనా, మైనారిటీలైనా, న్యాయకోవిదులైనా, రచయితలైనా, హక్కుల ఉద్యమకారులైనా నిర్బంధిస్తున్నారని, తమ అడవులు తమ సొంతం అన్నందుకు ఆదివాసీల్ని, వ్యవసాయ చట్టాల్ని కాదంటే రైతన్నల్ని, కుల వివక్షతల్ని, మతోన్మాద దాడుల్ని వ్యతిరేకిస్తే దళితుల్ని, లౌకిక శక్తుల్ని, అణగారిన వర్గాలకోసం గొంతు విప్పిన కవులు, కళాకార్లని, ప్రజాస్వామిక వాదుల్ని నల్ల చట్టలతో అక్రమ కేసులు మోపి నిర్బంధిస్తున్నారన్నారు. చావు అంచుకు వెళ్లొచ్చిన విప్లవ కవి వరవరరావు, జైల్లోనే మరణించిన ఫాదర్ స్టాన్ స్వామి ఉదంతాలే ఇందుకు నిదర్శనాలన్నారు. ఈ దుర్మార్గ నిర్బంధ చర్యల పరంపర ఆగే పరిస్థితి లేదని లోయలో అమాయక పౌరుల్ని కాల్చి చంపిన సైనిక చర్యని బహిర్గతం చేసిన ప్రముఖ కాశ్మీరు న్యాయవాది, మానవ హక్కుల నేత ఖుర్రం పర్వేజ్ ను ఈ నెల 22న ఉపా క్రింద అన్యాయంగా అరెస్టు చేశారని ఎక్కడో జగదలపూర్ ఎన్ కౌంటర్ కేసులో విచారణ పేరిట రెండు తెలుగు రాష్ట్రాల్లో 14 మంది ప్రజాసంఘాల కార్యకర్తల ఇళ్లపై దాడి చేసి సోదాలు చేశారని, తమ నివాసాల జనం మధ్య భయోత్పాత వాతావరణం సృష్టించి, దోషులుగా చిత్రీకరించి, మానసికంగా శిక్షించే విధానమిదని అన్నారు. ఇలాంటి అనాగరిక శిక్షల ద్వారా అణగారిన వర్గాలకు, బాధిత ప్రజలకు ప్రజల నుండి, ప్రజా సంఘాల నుండి అండ లేకుండా చేయజూస్తున్నారని తమ కార్పొరేట్ అనుకూల, సామ్రాజ్యవాద అనుకూల, ప్రపంచీకరణ అనుకూల విధానాలకు ఎదురు లేకుండా చేసే ప్రయత్నమిదన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలపై దేశ రైతుల ఉద్యమం కావచ్చు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం కావచ్చు , కార్మిక వ్యతిరేక లేబరు కోడ్ లపై ఆందోళన కావచ్చు, ఎన్ఆర్సీ, సీఏఏ వ్యతిరేక పౌరసత్వ ఉద్యమం కావచ్చు, ప్రజాస్వామిక హక్కుల పోరాటాలు కావచ్చు, ఇవేవీ వేర్వేరుగా చూసేవికావని ఇవన్నీ ఒకే మాలలోని దారానికి గుచ్చిన పువ్వుల వంటివేనని, వీటన్నింటి అణిచివేతకే ఉపా, ఎన్ఐఏ నిర్బంధ నల్ల చట్టాల్ని తెచ్చి అమలు చేస్తున్నారన్నారు. వీటి ని వ్యతిరేకించడం దేశ పౌరులందరి కర్తవ్యమన్నారు. ఇంకా పికెఎస్ నాయకులు కొండయ్య, పిడిఎస్యు నాయకులు రవిచంద్ర, కెఎన్పీఎస్ నాయకులు దుడ్డు ప్రభాకర్, పిఓడబ్ల్యూ నాయకులు పద్మ, దుర్గ ఇఫ్టూ నాయకులు కె.పోలారి, హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ, విరసం నుండి అరసవల్లి కృష్ణ తదితరులు మాట్లాడారు. పెద్దఎత్తున పాల్గొన్న ప్రజా సంఘాల కార్యకర్తలుమోదీ ప్రభుత్వ ఫాసిస్ట్ నిర్బంధ విధానంపై పోరు సాగించాలని, ఉపా, ఎన్ఐఏ చట్టాల రద్దుచేయాలనీ, అక్రమంగా పెట్టిన ఉపా కేసుల ఎత్తివేయాలనీ నినాదాలు చేశారు.

## వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది: మాజీమంత్రిపుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) పంచాయితీల అభివృద్ధి కొరకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవడం పట్ల మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రభుత్వంపై మండిపడ్డారు. పారిశుధ్యానికి మంచినీటి సరఫరాకు ఉన్న నిధులు లాగేసుకోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత 40 సంవత్సరాల నుండి గత ప్రభుత్వ హయాంలో నిర్మించుకున్న ఇళ్లకు వన్టైమ్ సెటిల్మెంట్ పేరుతో వాలంటీర్ ద్వారా డబ్బులు కట్టమని అధికారులు ఒత్తిడి చేయడంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. టిడిపికి ఓట్లు వేలల్లో తొలగించడానికి రంగం సిద్ధం చేశారని ఈ విషయంపై అధికారులపై కోర్టుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడతామని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ ప్రభుత్వ హయాంలో పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం నిత్యావసర ధరలు పెరగటం, చెత్త పై పన్ను వేయడం, తదితర అంశాల పై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని అని ఆయన తెలిపారు.

## శేషాద్రి స్వామి మరణం కలచివేసింది

**తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానం? ఓఎస్డీ డాలర్ శేషాద్రి గారి ఆకస్మిక మరణం పట్ల విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. డాలర్ శేషాద్రి గారంటే తెలియని భక్తులు ఉండరని.. శ్రీవారి సేవకే తన జీవితం అంకితం చేసిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త అని కీర్తించారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి టీటీడీలో అసాధారణ స్థాయికి చేరుకున్నారన్నారు. 1978 నుంచి నేటి వరకు దశాబ్దాల పాటు శ్రీవారి సేవలో తరించారని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో వారికంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారన్నారు. జీవితమంతా ఆలయ సాంప్రదాయాలు, వైదిక కార్యక్రమాల నిర్వహణలోనే గడిపిన ధన్య జీవి అని పేర్కొన్నారు. నిత్యం వెంకటేశ్వర స్వామి పాదాల చెంత జీవించిన భాగ్యశాలి డాలర్ శేషాద్రి గారని ఎన్నో సందర్భాలలో ఆలయ విశేషాలను ఆయన వివరించిన తీరు మర్చిపోలేమన్నారు. ఆలయంలో జరిగే ప్రత్యేక ఉత్సవాలు, వేడుకలు, కైంకర్యాలు, సేవల్లో అన్నీ తానై నడిపించారన్నారు. మరణించే చివరి క్షణం వరకు కూడా శ్రీవారి సేవలోనే తరించారన్నారు. శేషాద్రి స్వామి మరణం టీటీడీకి తీరని లోటు ,కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తున్నాను.

## శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే విడదల రజిని నివాసానికి రాక

చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)అధికారులు– ప్రజల మధ్య



ఎంతగా సమన్వయం ఉంటే సమాజానికి అంతగా మేలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. నరసరావుపేట లోని కోటప్పకొండ పుణ్యక్షేత్రానికి వెళ్తూ స్పీకర్ దంపతులు, కుటుంబసభ్యులు.. సోమవారం స్థానిక ఎమ్మెల్యే విడదల రజిని నివాసం వద్ద ఆగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందులో పాల్గొన్నారు. అక్కడికి విచ్చేసిన అధికారులు, నాయకులతో స్పీకర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వ ప్రతిష్ట అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## సంఘీభావ మద్దతు ప్రకటించిన సిపిఎం, ఏపి ఎమ్మార్పీఎస్ పార్టీలు...



ఇబ్రహీంపట్నం,విజయవాడ రూరల్ ప్రజాపాలన ప్రతినిధి : జర్నలిస్టుల హక్కుల సాధనే ఏకైక లక్ష్యంగా జర్నలిస్టుల ఐక్య వేదిక సంచలన నిర్ణయం తీసుకుంది... కరోనా బారిన పడి చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వ తక్షణమే ఆర్థిక సహాయం విడుదల చేయాలి ప్రధానంగా డిమాండ్ చేస్తూ ఒక నిరసన దీక్ష చేపట్టారు... ఇబ్రహీంపట్నం మండల కార్యాలయం వద్ద చేపట్టాల్సిన ఈ దీక్షా శిబిరం తుఫాను దృష్ట్యా ఇబ్రహీంపట్నం లోని జర్నలిస్టుల ఐక్య వేదిక జిల్లా కార్యాలయం లో నిర్వహించారు...ఈ సందర్భంగా జర్నలిస్టుల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ సత్య మాట్లాడుతూ జర్నలిస్టులను ప్రభుత్వం చులకనగా చూడటం తగదన్నారు... రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం జర్నలిస్టులను చిన్న చూపు ఎందుకు చూస్తున్నారు అంటూ ప్రశ్నించారు... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు... జర్నలిస్టుల ఐక్య వేదిక ప్రధానమైన డిమాండ్ లను పరిగణం లోకి తీసుకొని జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు... నిరసన దీక్ష ముఖ్య ఉద్దేశం ..1.కరోనా బారిన పడి చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వ తక్షణమే ఆర్థిక సహాయం విడుదల చేయాలి, 2. ప్రమాద బీమా పునరుద్దరణ చేయాలని, 3. జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు లో రాయితీ ప్రకటించాలని, 4 ఇళ్ల స్థలాలు రాని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఇలా నాలుగు ప్రధానమైన డిమాండ్ లను ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్ళడమే లక్ష్యంగా జర్నలిస్టుల ఐక్య వేదిక నిరంతర ప్రాయంగా పోరాటం చేస్తోంది అని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాం....

## కోమెర జాజికు సంకల్పతార అవార్డ్



కారంపూడి... నవంబర్29....ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో కొమెర జాజి మిత్రబృందం విలేకరులతో మాట్లాడుతూ సూచిరిండియా ఫౌండేషన్ వారు హైదరాబాదులో రవీంద్రభారతి ఫంక్షన్ హాల్ లో కొమెర జాజికి సంకల్ప తార అవార్డు ఇవ్వటంపై వాళ్ల మిత్రబృందం హర్షం వ్యక్తం చేశారు వారి మిత్రబృందం మాట్లాడుతూ కోమేర జాజి చేస్తున్న నల్లమల అడవులలో ఉన్న అరుదైన వనమూలికల సేకరణ అలాగే ప్రకృతి సంరక్షణ పై తెలుగురాష్ట్రాలలో పాఠశాలలో విద్యార్థులకు ప్రకృతి సంరక్షణ పై అవగాహన కల్పిస్తున్నారు మన మండలంలో ఇలాంటి వనమూలికలు సేకరణ మరియు ప్రకృతి సంరక్షణ పై మా మిత్రుడు ఇలాంటి అవార్డులు తీసుకోవటం చాలా ఆనందంగా ఉందని అభినందనలు తెలియజేశారు.

## ప్రజలు ఓటీఎస్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోండి: ఎంపీడీవో జేఏ జాన్సీ, ఏడీఏ చౌదరి



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఒటీఎస్) ను ప్రతి లబ్ధిదారుడు ఉపయోగించుకోవాలని ఈ పథకం వారికి ఎంతో ఉపయోగకరమైందని ఆలమూరు ఎంపీడీవో జేఏ ఝాన్సీ, మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ ఏడీఏ సీహెచ్ కెవి చౌదరి, తహసీల్దార్ లక్ష్మీపతి అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ వాలంటీర్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గృహాలపై గతంలో తీసుకున్న రుణాలు కొందరికి వేలల్లో పెరిగిపోయి లబ్ధిదారులకు గుదిబండగా మారిందని వాటిని పూర్తిగా రద్దు చేసుకునేందుకు కేవలం పది వేల రూపాయలు చెల్లించి రుణ విముక్తి పొందాలని అందుకు గ్రామస్థాయి సిబ్బంది లబ్ధిదారులకు ఈ పథకంపై వివరించాలని అన్నారు. రుణ విముక్తి కొరకు డబ్బులు చెల్లించిన వారు డిసెంబర్ 31వ తేదీనుండి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తామని, ముందుగా రుణవిముక్తి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. "డి" పట్టా కలిగిన పట్టా భూమికి కూడా రిజిస్ట్రేషన్ చేసి తమ సొంతం అవుతున ఈ పథకం లబ్ధిదారులకు ఉపయోగకరమైందని అన్నారు. ముఖ్యంగా గ్రామ వాలంటీర్లు ప్రతి లబ్ధిదారుని వద్దకు చేరుకుని ఒటిఎస్ పై క్షుణ్ణంగా వివరించాలని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ జేజిబాబు, ఈవోపీఆర్డీ రాజ్ కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## స్పందన లో ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

నరసాపురం, నవంబరు 29 (ప్రజాపాలన ప్రతినిధి) స్పందన ఈ



కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలనచేసి ఖచ్చితంగా ఆయా సమస్యలకు పరిష్కారం చూపాలని సబ్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుంచి 28 పిర్యాదులను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ప్రతి వినతిపత్రాన్ని ఆయన పూర్తిగా పరిశీలనచేసి పిర్యాదు దారులకు సమస్య పరిష్కారానికి బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి యస్.వి.సుబ్రహ్మణ్యం, కె ఆర్ సి తహసిల్దార్ ఆర్. వి. కృష్ణారావు, వివిధశాఖలు అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు మొదలు

కొత్తపేట, (ప్రజాపాలన ప్రతినిధి) : కొత్తపేట మండలం గంటి గ్రామం



ధాన్యం కొనుగోలు కేంద్రం నందు మద్దతు ధరతో ధాన్యం కొనుగులు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్. పి .టి .సి .గూడపాటి రామదేవి ప్రవీణ్ కుమార్(జి.పి) , ఏ.ఎం. సి చైర్మన్ గోల్లపల్లి డేవిడ్ రాజు, ఎం.పి.పి.మార్గాన గంగాధర్, సర్పంచ్ సాగి బంగార్రాజు,గంటి సొసైటీ చైర్మన్ మటపర్తి వెంకట్రావు, కార్యక్రమంలో భగంగా రైతు సోదరుల సమక్షంలో ధాన్యం బస్తా లను ఖటా వేసి ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంటి పి.ఏ.సి.ఎస్. పర్సన్ భూపతిరాజు సత్యనారాయణ రాజు, పి.ఏ.సి.ఎస్ పర్సన్ పొలిమాటి అంజలి కుమారి వ్యవసాయ సలహా మెంబెర్ గారపటి చంద్రశేఖర్,గునీపాటి చిన్న మల్లేశ్వర రావు, అంతర్వావేది సురేష్ సరిపెళ్ల సత్తిరాజు గంటి రైతులు, తదితరులు పాల్గొన్నారు

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 30, నవంబరు 2021

## కాంగ్రెస్‌ను పెంచగలిగే పంచాక్షరి!

చైతన్యవంతమైన సమాజంలో మెజార్టీ వర్గం... సమస్యలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న మైనార్టీ వర్గాలకు రక్షణగా నిలవాలి. భారతీయ విలువలు కూడా ఇదే విషయాన్ని చెబుతాయి. కాబట్టి సెక్యులరిజం విషయంలో సాధికారత కలిగిన కాంగ్రెస్ ఆ విషయాన్ని మరోసారి ప్రపంచానికి గట్టిగా వినిపించాల్సిన అవసరం ఉంది. బీజేపీ హిందుత్వ వాదనలోని డొల్లతనాన్ని మౌలిక ప్రశ్నలతో ఎండగట్టాలి. అదే ఆ పార్టీని తిరిగి దేశ ప్రజలకు చేరువ చేస్తుంది. మెజార్టీ హిందువుల మద్దతు లేకుండా కాంగ్రెస్ దేశాన్ని అత్యధిక కాలం పాలించగలిగేది కాదని గుర్తించాలి. భారత్‌లో ప్రస్తుతం ఉన్నది హిందూ–ముస్లిం సమస్య కాదు. మానవత్వానికి సంబంధించినది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) హిందుత్వ అన్న పదం వినపడిన వెంటనే ఇంతెత్తున లేస్తూంటాయి. మరీ ముఖ్యంగా వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ హిందుత్వ పోకడలను దునుమాడినప్పుడల్లా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల కోపతాపాలు మరింత భగ్గుమంటూంటాయి. ఈ పోకడలను బట్టి వాటిని తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంది. కానీ కొంచెం నిశితంగా పరిశీలిస్తే, స్థిమితంగా ఆలోచించగలిగితే అంత ఆశ్చర్యమేమీ కలగదు. ఎందుకంటే బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండూ మతం పునాదులపైనే నిర్మింపబడ్డాయి కాబట్టి! నూటా నలభై కోట్ల భారత జనాభాలో 79 శాతం మంది ఉన్న హిందువులు వీరి టార్గెట్. ఇతరులు తమకు అణిగిమణిగి ఉండాలన్నదే వీటి రాజకీయ సిద్ధాంతం. లోపభూయిష్ఠమైన, పాత వాసనలున్న విధానం ఇది. కానీ బీజేపీకి ఓట్లూ, నిధుల రూపంలో కోట్లూ రాల్చిందీ ఈ విధానమే అన్నది గుర్తుపెట్టుకోవాలి. బలమైన ఆయుధాన్ని అందించిన సల్మాన్ ఖుర్షీద్ రాజకీయ లాభాలు మోసుకొచ్చిన విధానాన్ని మరింత బలపరుచుకోవాలని భావిస్తున్న తరుణంలో బీజేపీకి కాంగ్రెస్ పార్టీ నేత సల్మాన్ ఖుర్షీద్ 'సన్‌రైజ్ ఓవర్ అయోధ్య – నేషన్‌హుడ్ ఇన్ అవర్ టైమ్స్' పేరుతో రాసిన పుస్తకం ద్వారా బలమైన ఆయుధాన్ని, అవకాశాన్ని అందించారు. ఈ పుస్తకాన్ని ప్రచురణకర్తలు మినహా ఇంకెవరైనా చదివారంటే నేను నమ్మను. కానీ ఇందులోని ఒక్క వాక్యం "హిందుత్వ అనేది ఐసిస్, బోకోహరాం వంటి వాటితో సరిపోలేది" అనేది మాత్రం పెద్ద దుమారమే లేపింది. ఐసిస్ తన వద్ద బందీలుగా ఉన్న వారిని చంపి వారి వీడియోలు తీసే నీచానికి పాల్పడే సంస్థ. అలాంటి సంస్థలతో హిందుత్వను పోల్చిన సల్మాన్ రాతలను నేనూ ఖండిస్తాను. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఖుర్షీద్‌కు ఉందనుకన్నా ఆ పోలిక మాత్రం అసంబద్ధం. ఇంకేముంది... బీజేపీ తన అస్త్రశస్త్రాలన్నింటినీ ఖుర్షీద్ పైకి ఎక్కుపెట్టింది. పుస్తకం అమ్ముకునేందుకు ఉద్దేశపూర్వకంగా ఈ వివాదాన్ని సృష్టించారని నేనైతే అనుకోవడం లేదు. (ఓ ఛానల్‌లో సల్మాన్ దీనంగా మన్నించమని కోరిన దృశ్యాలను చూసిన తరువాత వ్యక్తిగతంగానూ నేను లాభాల కోసం చేశారని నమ్మడం లేదు) ఒకవేళ అదే నిజమైతే చాలా అనైతికమైన విషయం. ఒకపక్క ప్రియాంకా గాంధీ ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న తరుణంలో ఇదేమంత మంచి పరిణామం కాదు. సల్మాన్ ఖుర్షీద్ ఉద్దేశాలు వేరైతే మాత్రం అతడి తప్పుడు అంచనా విస్మయపరుస్తుంది. ఇప్పటికే కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉత్తరప్రదేశ్ విభాగాన్ని మరింత ఇబ్బంది పెట్టినట్లు అయింది. సల్మాన్ రాతలపై ఇప్పటికే కొన్ని పోలీస్ కేసులు నమోదయ్యాయి. భారతీయ న్యాయ వ్యవస్థ ఆయన వ్యాఖ్యల్లోని తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది.

కాంగ్రెస్ లేవనెత్తగలిగిన అంశాలు... ఐదు!

ఖుర్షీద్ పుస్తకం నేపథ్యంలో చెలరేగిన వివాదాన్ని బీజేపీ పతాక శీర్షికలకు చేర్చడమే కాకుండా కాంగ్రెస్‌ను హిందూ వ్యతిరేకిగా ముద్రవేసే ప్రయత్నం గట్టిగానే చేసింది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లోనూ ఈ అంశంతోపాటు... ముస్లిం లీగ్ అధ్యక్షుడు మహమ్మద్ అలీ జిన్నాను నెహ్రూతో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పోల్చడాన్ని పదే పదే లేవనెత్తి రాజకీయ లాభం పొందే ప్రయత్నం చేస్తుంది.

ఈ నేపథ్యంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ మరింత మెరుగైన పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉంది. బీజేపీ హిందుత్వ వాదనలోని డొల్లతనాన్ని ఎండగట్టేందుకు మౌలిక ప్రశ్నలను ఎక్కుపెట్టాల్సిన అవసరముంది. సున్నిత అంశమైన హిందూత్వపై తనదైన కథనాలను ప్రచారంలోకి పెట్టిన విషయాలపై ప్రజల అంతఃచేతనను మేలుకొల్పాల్సి ఉంది. ఈ పని చేయాలంటే.. కాంగ్రెస్ ఐదు అంశాలను లేవనెత్తవచ్చు.

1. రెచ్చగొట్టే పోలికలు చేసేందుకు బదులు సల్మాన్ ఖుర్షీద్...'మోదీ అధికారం చేపట్టిన తరువాత దేశం మొత్తమ్మీద ప్రబలిన మతఛాందస వాదంపై తన విమర్శలు ఎక్కుపెట్టడం మేలు. మరీ ముఖ్యంగా 2015లో యూపీలోని దాద్రిలో ముహమ్మద్ అఖ్లాక్‌తో మొదలైన మూక హత్యల గురించి ప్రస్తావించాలి.

2. హిందూయిజానికి నాలుగు వేల ఏళ్ల చరిత్ర ఉంది. సర్వమానవ సౌభ్రాతృత్వం, అందరినీ సమాదరించే అద్భుత లక్షణం హిందూయిజం సొంతం. "హిందూయిజం అటు సహనానికి, ఇటు వసుధైక కుటుంబం అన్న భావనలకు ప్రతీక" అని స్వామి వివేకానంద లాంటివారు ఎప్పుడో విస్పష్టంగా చెప్పారు. దీనికీ ప్రస్తుతం రాజకీయ అవసరాల కోసం బీజేపీ ప్రచారంలోకి తెచ్చిన హిందూత్వకూ ఏమాత్రం పొంతన లేదు. హిందుత్వ పేరుతో బీజేపీ మైనార్టీలు తమ సొంత దేశంలోనే రెండో తరగతి పౌరులుగా భావించే స్థితికి చేర్చే ప్రయత్నం చేస్తూనే ఉంది. ఈ హిందూత్వానికి ఊతమివ్వడం ద్వారా బీజేపీ సెక్యులరిజం అన్న రాజకీయ పద్ధతిని ఉల్లంఘిస్తోంది. సెక్యులరిజం భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో భాగమన్నది తెలిసిందే.

3. మైనార్టీల హక్కులను కాపాడి తప్పు చేశామన్న భావనను కాంగ్రెస్ వదులుకోవాలి. ఎల్‌కే అద్వానీ 'సూడో సెక్యులర్లు' అన్న పదాన్ని వాడినప్పుడే ఖండించకుండా కాంగ్రెస్ చాలా పెద్ద తప్పు చేసింది. ఆ విమర్శను ఇప్పటివరకూ ఎవరూ తగురీతిలో తిప్పికొట్టలేదు. మెజార్టీ హిందువుల మద్దతు లేకుండానే కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని అత్యధిక కాలం పాలించగలిగిందా? ఇప్పటివరకూ 17 సార్లు సాధారణ ఎన్నికలు జరిగితే పదిసార్లు కాంగ్రెస్ ఎలా గెలవగలిగింది? కాబట్టే మైనార్టీ రాజకీయం చేస్తోందన్న బీజేపీ ఆరోపణలను వదిలించుకునేందుకు గట్టి ప్రయత్నం జరగాలి. సామాజిక మాధ్యమాలు, ఫేక్‌న్యూస్‌లు, ప్రధాన స్రవంతిలోని ఒక వర్గం మీడియా అధికార పార్టీ పెద్దలను సంతోషంగా ఉంచేందుకు హిందూ %--% ముస్లిం విభేదాలు కొనసాగేందుకు ప్రయత్నిస్తాయన్న విషయాన్ని కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదు.

4. ఆర్ఎస్ఎస్, బీజేపీలను హిందు ధర్మ సంరక్షకులుగా ఎవరు నియమించారని కాంగ్రెస్ ఒక్కసారి కూడా ప్రశ్నించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. భారతీయులు ఎవరు దేశభక్తులో, ఎవరో సెక్యులరో నిర్ణయించే అధికారం, సర్టిఫికెట్లు పంచే బాధ్యత బీజేపీకి ఎవరిచ్చారో కూడా కాంగ్రెస్ ప్రశ్నించాలి.

5. బీజేపీ హిందుత్వ జాతీయభావానికి ప్రతిగా కాంగ్రెస్ 'భారత జాతీయ భావం' అన్న అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలి. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పాత్రను చెప్పడమే కాకుండా... బీజేపీ పాత్రను ప్రశ్నించే తెగువ చూపించాలి.

సల్మాన్ ఖుర్షీద్ తన పుస్తకాన్ని అమ్ముకోగలిగాడో లేదో నాకు తెలియదు కానీ... కాంగ్రెస్ తన రాజకీయ సిద్ధాంతాలను మరోసారి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుకోవాల్సిన అవసరమైతే ఇప్పుడు వచ్చింది. నిర్లక్ష్యానికి, నిష్క్రియాపరత్వానికి కాలం చెల్లిందని ఆ పార్టీ గుర్తించాలి. చైతన్యవంతమైన సమాజంలో మెజార్టీ వర్గం... సమస్యలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న మైనార్టీ వర్గాలకు రక్షణగా నిలవాలి. భారతీయ విలువలు కూడా ఇదే విషయాన్ని చెబుతాయి. సెక్యులరిజం విషయంలో సాధికారత కలిగిన కాంగ్రెస్ ఇంకోసారి ఆ విషయాన్ని ప్రపంచానికి గట్టిగా వినిపించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం నెహ్రూకు మించిన స్ఫూర్తి ఇంకోటి ఉండదేమో! ముస్లింలపై భారీ ఎత్తున దాడి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసిన ఒకానొక సందర్భంలో నెహ్రూ... "ఒక్క ముస్లిం వ్యక్తి వెంట్రుకకు హాని చేసినా నేను ఓ యుద్ధ ట్యాంక్‌పంపి... నిన్ను ముక్కలు ముక్కలు చేస్తాను" అని వ్యాఖ్యానించినట్లు చెబుతారు. ఆ తరువాత కూడా నెహ్రూకు హిందువులు ఓట్లేయడం మానేయలేదు. భారత్‌లో ప్రస్తుతం ఉన్నది హిందూ–ముస్లిం సమస్య కాదు. మానవత్వానికి సంబంధించినది.

# విమర్శ గొంతు నొక్కుతారా?

వీర్ దాస్..ఓ ప్రముఖ స్టాండప్ కమెడియన్. ఇటీవల అమెరికా లోని వాషింగ్టన్ డీసీ లో కెనడీ సెంటర్లో నిర్వహించిన ప్రదర్శనలో 'టూ ఇండియాస్' పేరుతో ఆయన చదివిన ఓ ఆంగ్ల పద్యం వివాదాస్పదమైంది. 'ఐ కమ్ ఫ్రమ్ టూ ఇండియాస్' అంటూ సాగిన ఆ పద్యాన్ని కొందరు తీవ్రంగా విమర్శిస్తుండగా.. మరి కొందరి నుంచి ఆయనకు మద్దతు లభిస్తోంది. 'నేను భారత్ నుంచి వచ్చాను. అక్కడ గాలి నాణ్యత సూచి 9000 ఉంటుంది. కానీ మేం ఇంటి డాబాపైనే పడుకుంటాం. నక్షత్రాలను చూస్తాం'.. 'నేను శాఖాహారిగా ఉండటం గర్వంగా భావించే భారత్ నుంచి వచ్చాను. కానీ కూరగాయలు పండించే రైతుల మీద నుంచే విచక్షణా రహితంగా వాహనాలు నడుపుతుంటాం'.. అంటూ సాగింది వీర్ దాస్ పద్యం. అయితే ఒక సందర్భంలో 'భారత్‌లో మహిళలను పగలు పూజిస్తారు. రాత్రివేళల్లో వారిపై సామూహిక అత్యాచారాలు చేస్తారు'.. అంటూ పేర్కొన్నారు. అయితే భారతదేశం లోని సమస్యలను చర్చించడంపై పెద్దగా వ్యతిరేకత లేకపోయినా.. అమెరికా వెళ్లి అక్కడ మాట్లాడడం ఏంటంటూ చాలా మంది విమర్శించారు. విమర్శించే వారితోపాటు సమర్థించే వారి సంఖ్య కూడా తక్కువేమీ లేదు. తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో వీర్ దాస్ కూడా స్పందించారు. 'ఇది రెండు వేర్వేరు భారత దేశాల గురించిన ఒక వ్యంగ్య నాటిక' అని చెప్పుకొచ్చారు. 'ప్రతీ దేశానికి మంచి చెడులు, చీకటి, వెలుగు ఉంటాయి. ఇదేం రహస్యం కాదు. నాటిక వల్ల మనమంతా ప్రేమించే, గర్వించే, విశ్వసించే భారతదేశానికి అమెరికా వేదికపై భారీ చప్పట్లు లభించాయి. దయచేసి ఎడిట్ చేసిన కాపీలను చూసి మోసపోకండి' అంటూ వీర్ దాస్ చెప్పుకొచ్చారు. దాదాపు ఏడు నిమిషాల పాటు సాగిన వీర్ దాస్ పద్యం కేవలం చేదు నిజాలను మాత్రమే బహిర్గతపర్చలేదు. నేడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై మాత్రమే చర్చించలేదు. భారతదేశం రెండు కోణాలను ఈ పద్యం ఆవిష్కరించింది. భారతదేశం యొక్క గొప్పతనాన్ని, మహోన్నతమైన సంస్కృతిని, స్ఫూర్తిదాయకమైన తత్వాన్ని ప్రపంచం ముందుకు తీసుకువచ్చింది. వీర్ దాన్ టూ ఇండియాస్‌లో తాను గర్వించదగిన భారతదేశం గురించి కూడా మాట్లాడారు. అయితే కొన్ని మీడియా సంస్థలు ఆయన పద్యం వీడియో క్లిప్పులను కట్ చేసి చూపిస్తుండడంతోనే సమస్యంతా వచ్చి పడింది.



సమస్యలపై మాట్లాడితే నష్టమా..?

సమస్యలను కప్పిపుచ్చి ఉంచడం అంటే దేశానికే నష్టం చేకూర్చడమే. అంతేకాకుండా దేశ సమస్యలను దేశం లోపలే చర్చించాలనుకోవడం ఒక మానసిక రుగ్మతగా చెప్పవచ్చు. విదేశీ వేదికలు, డాక్యుమెంటరీల ద్వారా అమెరికాకు చెందిన నిఘా సంస్థలను, ఆ దేశ యుద్ధ తంత్రాలను ఎడ్వర్ట్ స్నోడెన్ విమర్శించడం, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఒక వ్యక్తి అమెరికా లేదా బ్రిటన్‌లో తాలిబాన్ల పాలనను, అక్కడి పరిస్థితులను విమర్శించడం తప్పు పట్టలేం కదా. అక్కడి వ్యక్తులు ఇది తమ దేశాలనూ అవమానించడమే అంటే హాస్యాస్పదంగా కనిపిస్తుంది. అంతేకాకుండా అక్కడి ప్రజలు కూడా దేశ సమస్యలను దేశం లోపలే చర్చించుకోవాలని చెప్తే సమర్థిస్తారా..! ప్రపంచ దేశాలు ఏమనుకుంటాయేమోననే భావనతో సమస్యలపై గళమెత్తడం మానేయాల్సిందేనా..! భారత్‌లో నెలకొన్న సమస్యలు అమెరికాకు తెలియవా? గ్లోబలైజేషన్ ప్రపంచంలో భారత్ ఒక భాగం. ప్రపంచ దేశాలతో వాణిజ్యం చేస్తున్నాం. కొన్ని వస్తువులను ఎగుమతి చేస్తుండగా, మరి కొన్నింటిని దిగుమతి చేసుకుంటున్నాం. 2019 డేటా ప్రకారం 27 లక్షలకు పైగా భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. అదే సందర్భంలో ఏడు లక్షలకు పైగా అమెరికన్లు ఇండియాలో నివాసముంటున్నారు. అంతేకాకుండా పర్యాటకంగా చాలా మంది వస్తూ, వెళ్తూ ఉంటారు. అమెరికాలో 'బ్లాక్ లైవ్స్ మ్యాటర్' ఉద్యమం జరిగినా, అక్కడి రాజధానిలో అల్లర్లు జరిగినా ఇండియా లోని ప్రతి ఒక్కరికి ఆ సమాచారం అందుతుంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికి తీసేందుకు, రాజకీయ నాయకుల బాగోతాలను, కొన్ని దేశాల కుట్రలను బయట పెట్టేందుకు అంతర్జాతీయంగా జర్నలిస్టులందరరూ కలిసి ఒక కన్సార్టియంగా ఏర్పడుతున్న కాలమిది. ప్యారడైజ్ పేపర్స్, పనామా పేపర్స్, ఫేస్ బుక్ పేపర్స్ అంటూ దేశాలనే కదిలించేసే, కుట్రలను బహిర్గతం చేసే కథనాలను వివిధ దేశాలకు చెందిన జర్నలిస్టులందరూ కలిసి బయటపెట్టారు. ఇలాంటి కాలంలో అమెరికా వేదికపై భారతదేశ సమస్యలను లేవనెత్తారని వీర్ దాస్ ను విమర్శించడం సరికాదు. భారతదేశ చేదు నిజాలను ప్రపంచం ముందు బహిర్గతపరిచింది వీర్ దాస్ ఒక్కరే కాదు. వీర్ దాస్ లేవనెత్తిన అంశాలను టైమ్ మ్యాగజైన్ ఎప్పుడో ప్రచురించింది. న్యూ యార్క్ టైమ్స్ లో సైతం ఇలాంటి కథనాలను రాశారు. గార్డియన్, వాల్ స్ట్రీట్ జర్నల్, లాస్ ఏంజెల్స్ టైమ్స్ లాంటి ఎన్నో పత్రికలు భారతదేశంలో జరుగుతున్న ఘటనలను రిపోర్ట్ చేశాయి. యునైటెడ్ నేషన్స్, యూఎన్ డీపీ, ప్రపంచ బ్యాంకు, ప్యూ రీసెర్చ్ సెంటర్, ఎకనామిస్ట్ గ్రూప్ లాంటి సంస్థలు భారతదేశానికి సంబంధించిన అంశాలను పరిశోధించి, వాటిపై నివేదికలు రూపొందించి ప్రపంచదేశాల ముందుంచాయి. అంతేకాకుండా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియా సాధనాల ద్వారా ప్రతి చిన్న విషయం ప్రపంచానికి నిమిషాల్లోనే తెలిసిపోతున్న కాలమిది. వీర్ దాస్ ప్రదర్శనకు వచ్చిన అత్యధిక మంది ప్రేక్షకులు అమెరికన్లు కారు.. వారు వివిధ దేశాలకు చెందిన ఎన్ఆర్ఐలు. కాబట్టి వీర్ దాసే మొట్టమొదటిసారిగా యూఎస్‌లో భారతదేశ అంశాలను లేవనెత్తారని చెప్పడం మూర?త్వమే అవుతుంది. సమస్యలు అన్ని దేశాల్లోనూ ఉంటాయి. ప్రపంచంలో ఏ చోట అన్యాయం జరిగినా దానిని ఎక్కడైనా లేవనెత్తే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుంది. మీరు భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల ముందు మెరుగు పర్చాలనుకుంటే ముందుగా దేశంలో ఉన్న సమస్యలను గుర్తించి, అంగీకరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వాటి గురించి మాట్లాడాల్సి ఉంటుంది. అనంతరం వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాల్సి ఉంటుంది. బేధాలు లేకుండా సత్వర న్యాయాన్ని అందించే, సమస్యలు లేని భారతాన్ని సృష్టించడమే అసలైన దేశభక్తి.

# మందులోడా... ఓరి మాయలోడా!

మనుషుల అవసరాలే వ్యాపారులకు లాభాలు తెచ్చే గనులు. మనుషులకు ఏం కావాలో ఓ కంట కనిపెట్టి వ్యాపారులు వాటిని తయారు చేసే పనిలో పడతారు. యుగాల తరబడి జరుగుతున్నది ఇదే. అసలైన వ్యాపారి ఎడారిలో ఇసుకను ఒంటెలకు అమ్మి బతికేయగలడు. తన దగ్గర ఉన్నదాన్నే ప్రజలకు అవసరం అయ్యేలా చేసే వ్యాపారులు మాయలోళ్లే! డబ్బు అవసరం ఉన్నవారికి వడ్డీకి అప్పులు ఇవ్వడం కొందరి వ్యాపారం. డబ్బుకు ఎంతగా కటకటలాడుతున్నారో తెలుసుకొని, దానికి అనుగుణంగా వడ్డీ రేటు పెంచేస్తూ ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద దేశాలు కూడా అదే చేస్తాయి. చిన్న దేశాల అవసరాలను ఆసరా చేసుకొని, ఆ దేశాలను తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి వాటికి ఆర్థిక సాయం ముసుగులో అప్పుల ఊబిలోకి దింపేస్తాయి. ఒకప్పటి పెద్దన్న అమెరికాను కూడా భయపెడుతున్న చైనావాడు చేస్తున్నది అదే! ఎవరికన్నా ఏ రోగమో వస్తే దాన్ని నయం చేసే మందు తయారు చేయడం లాభసాటి వ్యాపారం. మరి మనుషులకు రోగాలే రాకపోతే ఆ వ్యాపారుల పరిస్థితి ఏంటి? అందుకోసం ఆ వ్యాపారులు ఏం చేస్తారు? అందరికీ తరచుగా రోగాలు వస్తూ ఉండాలని దేవుణ్ణి కోరుకుంటారు. ప్రపంచాన్ని శాసిస్తున్నది ఔషధ వ్యాపారమే! ఫార్మా కంపెనీలు మూడు మాత్రలు... ఆరు గోలీలన్నట్లు దూసుకుపోతున్నాయి. కొన్ని దశాబ్దాల క్రితం వర్షాకాలం ఆరంభంలో జ్వరం రావడమే పెద్ద రోగం. దానికి మిరియాల కషాయంతోనో, శొంఠి కషాయంతోనో వంటింటి వైద్యం చేసేసుకునేవారు. రెండేళ్ళుగా మొత్తం ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది కరోనా. ఈ రెండేళ్లలో లక్షల కోట్ల రూపాయల మేరకు ఔషధ వ్యాపారం, ఆసుపత్రుల వ్యాపారం జరిగాయి. ఎప్పుడూ వినని, ఎన్నడూ కనని కరోనా రోగం ఓ వైరస్ వల్ల వ్యాప్తి చెందుతోంది. అయితే ఈ వైరస్ దానంతట



అదిగా పుట్టిందా, లేక మనుషులే తయారు చేశారా అన్న చర్చ ప్రపంచాన్ని పట్టి కుదిపేసింది. కారణం ఈ వైరస్‌ను చైనాలోని వూహాన్ ల్యాబ్ నుండి ప్రపంచంపైకి వదిలిపెట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే, దీనికి కారణం చైనా కాదు... చైనాలోని అమెరికాకు చెందిన మాంసం ఎగుమతి కర్మాగారాలేనని మరో వర్గం ఆరోపిస్తోంది. రెండు వర్గాలలో ఎవరు చెప్పింది నిజమైనా... ఈ రోగాన్ని ప్రపంచానికి అంటించింది మాత్రం మనుషులేనన్నది అర్థమవుతోంది. అది నిజంగానే నిజం అయితే... అంతకన్నా దుర్మార్గం మరొకటి ఉండదు. ఒకప్పుడు కలరా వణికించింది. మలేరియా భయపెట్టింది. వాటికి వ్యాక్సిన్లు తయారుచేశారు. అటువంటి ఓ కొత్త వ్యాపారం కోసమే కరోనాను కనిపెట్టారా? అది నిజం కాదని అంటే మనసు కాస్త ప్రశాంతంగా ఉంటుంది. కానీ అదే నిజం అయితే మాత్రం చాలా చాలా భయంగానూ ఉంటుంది. భయం... ఇక్కడ రోగం వల్ల కాదు... దాన్ని మనపైకి వదిలిన దుర్మార్గుల వల్ల! కొన్నేళ్లుగా చికున్ గున్యా, డెంగ్యూ జ్వరాలు మన దేశంలో స్వైర విహారం చేస్తున్నాయి. కొన్ని దశాబ్దాల క్రితం వరకు అసలీ రెండు జ్వరాల ఊసే లేదు. అప్పుడు లేని జ్వరాలు ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టుకొచ్చాయి అని కొందరి ప్రశ్న. కొంపదీసి ఈ జ్వరాలను వ్యాప్తి చేసే దోమలను కూడా ఎవరో ఉత్పత్తి చేసి మానవాళిపైకి వదిలారా? జ్వరాలతో జనం వణుకుతూ ఉంటే... వాటికి మందులు అమ్మి, లాభాలు గడిస్తున్నారా? అని మరికొందరికి మాచెడ్డ అనుమానం. నిజానిజాల సంగతి తరువాత కానీ... ముందుగా అసలీ అనుమానాలు ఎందుకు వస్తున్నాయని అడిగామనుకోండి... ఔషధ వ్యాపారులతో పాటు బడా ఆసుపత్రుల భారీ ధనాశ చూస్తోంటే ఈ లోకంలో ఏదైనా సాధ్యమేనని అనిపించడం లేదా అని మనల్ని ఎదురు ప్రశ్నిస్తారు. కార్పొరేట్ ఆసుపత్రులు ఇంతగా పెరగని కాలంలో... గర్భవతులకు నూటికి నూరు శాతం సాధారణ డెలివరీలే అని ఆ తరం పెద్దవాళ్ళు చెబుతుంటారు. వైద్యవిద్య అంటే ఏమిటో కూడా తెలియని మంత్రసానులు పురుళ్లు పోసి, పండంటి బిడ్డలను కానుకగా ఇచ్చేవారు. తేడా ఎక్కడ ఉందో తెలీదు కానీ... ఆ తర్వాత అవసరం ఉన్నా లేకపోయినా సిజేరియన్ ఆపరేషన్లు పెరుగుతూ వచ్చాయి. ఏడు నెలల గర్భవతి కడుపు నొప్పిగా ఉందని ఆసుపత్రికి వస్తే చాలు... సిజేరియన్ చేయకపోతే తల్లికీ బిడ్డకీ ప్రమాదమేనని చెప్పి ఆపరేషన్లు చేసేస్తున్నారు అని కొందరి తీవ్ర ఆరోపణ. నిజానికి, అటు రోగాల్లోనూ, మందుల్లోనూ కొత్త కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అవి అన్నీ కచ్చితంగా చెడ్డవి కావు. అలా గంపగుత్తగా ఓ ముద్ర వేసేయడం సరైనది కాదు. నయం కాని రోగాలకు కొత్త మందులు ఆవిష్కరించడం శాస్త్రీయ పరిశోధనలో కచ్చితంగా పెద్ద ముందడుగే. కాకపోతే ఆ మందుల అవసరం లేని వాళ్లతో కూడా వాటిని కొనిపించడానికి ప్రయత్నిస్తేనే... తప్పు. అలా చేసే వారే అసలు విలన్లు. ఏ వ్యాపారాన్నైనా క్షమించవచ్చు కానీ... విద్య, వైద్యం లాంటి విషయాల్లో మాత్రం కాదు. ఇలాంటి అక్రమాలు ఎక్కడ జరుగుతున్నా కనిపెట్టి, కళ్ళెం వేయాల్సింది పాలకులే. 'వైద్యో నారాయణో హరిః' అన్న నానుడి పుట్టిన దేశం మనది. ఇక్కడే వైద్యం అంటే... డబ్బు కోసం జరిగే వ్యాపారం అనిపిస్తే మాత్రం మంచిది కాదు. అందుకే, ఈ రోగాన్ని నయం చేయడమెలాగో అందరూ ఆలోచించాలి. ముఖ్యంగా ప్రభుత్వాలు ఏదో ఒక మందు కనిపెట్టాలి!

# పోలీస్ సిబ్బంది ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలకు విజ్ఞప్తి






కంచికచర్ల నవంబర్ 28(ప్రజాపాలన ప్రతినిధి) స్థానిక పోలీసులు విధినిర్వహణలో పూర్తిగా విఫలం అయ్యారు అనడానికి ఇది ఒక ఉదాహరణ అని స్థానిక ప్రజలు వాపోతున్నారు విజయవాడ-హైదరాబాద్ 65 నెంబర్ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రమాదాల నివారణకు ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం మండల పరిధిలోని కీసర సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ వద్ద తరుచు వాహానాలు ప్రమాదాలకు గురయ్యే ప్రజలు ప్రాణాలు కోల్పో తున్న వైనం పలుమార్లు పలు పేపర్లో వార్తలు వచ్చిన నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాదాలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ప్రమాదాల నివారణకు క్రైమ్ తగ్గించే క్రమంలో అనేక అవగాహన సదస్సులు ఏర్పాట్లు చేసి కింద స్థాయి అధికారులకు అవగాహనలు చేసినా ఎ స్పీ మాటలు పెడచెవిన పెట్టిన స్థానిక పోలీసు సిబ్బం ది గత కొద్ది రోజుల నుంచి స్టాక్ పాయింట్ వద్ద ప్ర మాదాలు జరిగినా సంఘటనలు ఎన్నో ఉన్నాయి కానీ తరచూ ప్రమాదాలు జరిగే చోట పోలీసు సి బ్బంది నివారణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ముస్తికుంట వాస్తులు కాళ్లు చేతులు పోగొట్టుకున్న పరి స్థితి ఈ రోజు చూడాల్సి వచ్చిందని స్థానిక ప్రజలు వా పోతున్నారు ఈ స్టాక్ పాయింట్ ప్రమాదాలకు గురై ప్రాణాలు మీదకు తెచ్చుకోవాల్సి వస్తుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా అధి కారులు స్పందించి ప్రజలకు పోలీసు వారిపై ఉన్న న మ్మకాన్ని కోల్పోకుండా పోలీస్ సిబ్బంది మద్యం గం జాయి గుట్కా వాటిపైనే కాకుండా ట్రాఫిక్ రూల్స్ పై కూడా చర్యలు తీసుకోని ప్రమాదాలు జరగకుండా త క్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణకు కృషి చే యాలని ప్రజలు ముక్కంటి తో కోరుతున్నారు ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం కీసర చోటు చేసుకుంది సేకరించిన సమాచారం మేరకు మండల పరిధిలోని కీసర పెట్రోల్ బంక్ సమీ పంలో విజయవాడ నుంచి నందిగామ వైపు వస్తున్న ద్విచక్ర వాహనం అబ్బే రోడ్ లో ఎదురుగా రాంగ్ రూ ట్ లో వస్తున్న ట్రాక్టర్ ను ద్విచక్ర వాహన బలంగా ఢీ కొనడంతో ఖమ్మం జిల్లా ముస్తికుంట గ్రామానికి చెంది న ప్రశాంత్ (27) వెంకట కృష్ణ (26) తీవ్రంగా గాయ పడ్డారు స్థానిక ప్రజలు సమాచారం తో హైవే అంబు లెన్స్ లో నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు

## ముున్సిపల్ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) రాష్ట్ర పురపాలకపరిపాలనా శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న మున్సిపల్ పాఠశాలల్లో ప్రతిసోమవారం, ప్రతిశుక్రవారం డిజిటల్ క్లాసులు నిర్వహించబడుతున్నాయని మున్సిపల్ ప్రాధమిక పాఠశాల సూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావు అన్నారూ.పట్టణంలోని ఆదిఆంధ్రకాలనీలోని మున్సిపల్ ప్రాధమికపాఠశాలలో డిజిటల్ తరగతులను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది.డిజిటల్ క్లాసులవల్ల విద్యార్థులు పాఠ్యాంశంలోని అంశాలేకాక అనేక అంశాలను ప్రత్యక్షంగి చూడడంద్వారా ఎక్కువ గుర్తుంచుకవడానికి అవకాశం ఉంటుందని.ఇంగ్లీష్ రైమ్స్ తెలుగు పాటలు,పద్యాలను శ్రావ్యంగా పాడడంనేర్చుకుంటారన్నారు.పరిసరాలపై అవగాహన పెంపోందింపజేయడానికి అవకాశం ఉంటుందన్నారు.మనబడి నాడునేడు ద్వారా అన్నిపాఠశాలలకు స్మార్ట్ టి.వి.లు అందించారని. కొన్నిపాఠశాలలకు ప్రొజెక్టర్లు ఫ్లాష్ కార్డ్స్ ఇచ్చారని అన్నిటినీ బోధనలో వినియోగించుకోవాలన్నారు.పాఠశాలప్రధానోపాధ్యాయులు. పి.నరసింహారావు. ఉపాధ్యాయులు యడ్ల.రమేష్ కె.శౌరీనా,కె.అఖిలాండేశ్వరీ పాల్గొన్నారు.

## పంట నష్టాలపై ఎమ్మెల్యే గ్రంధి సమీక్ష



భీమవరం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా నియోజకవర్గంలో నష్టపోయిన పంట వివరాలపై శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారులతో సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలవల్ల నియోజకవర్గంలో సుమారు18 వందల ఎకరాలకు పంట నష్టం జరిగినట్లు అధికారులు వివరాలు సేకరించడం జరిగిందని నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఇందులో ఎటువంటి సందేహంలేదని అన్నారు. నియోజకవర్గంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులనుండి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలుచేసి మద్దతు ధర ఇస్తామని అన్నారు. రైతు భరోసా, సహకార సంఘాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని అన్నారు .ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ ఏడి ఉష రాజకుమారి, ఏఓలు శ్రీనివాస్, గీత దేవి పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపారాధనలు



గుడివాడ : కార్తీక మాసం 4వ సోమవారం సందర్భంగా పలు శివాలయాల్లో మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపారాధనలు చేశారు. సోమవారం స్థానిక భీ మేశ్వర స్వామి దేవస్థానంలో, చిన శివాలయం తదితర దేవాలయాల్లో దీపారాధనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో ఎంతో నిష్టగా ఉంటూ తమ చుట్టు ప్రక్కల ప్రాంతాలు, కుటుంబలు బాగుండాలనే ఉద్ధేశ్యంతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుంది. కార్తీక మాసంలో తెల్లవారు జామున లేచి పుణ్యస్థానాలను అచారిస్తారు. కార్తికమాసం ముగింపు సందర్భంగా దేవాలయలు భక్తులతో కీటకిటలాడయి.

## కఠారి సేవలు మరవలేనివి: పుట్టి హరికుమార్



గుడివాడ : మాజీ ఎమ్మెల్యే కఠారి సత్యనారాయణరావు గుడివాడకు చేసిన సేవలు అభినందనీయమాని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ అన్నారు. సోమవారం స్థానిక పాటిమిద గల కరుణాపీఠంలోని వృద్ధులకు కఠారి సత్యనారయణ 21వ వర్ధంతి సందర్భంగా అయన కుమారుడు కఠారి రామ్‌కుమార్ వితరణతో వృద్ధులకు భోజనం ఫ్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హరికమార్ మాట్లాడుతూ కఠారి సేవలను కోనియాడరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గొర్రెల పాండురంగారావు, సభ్యులు కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, కుంభం నాగమణి, బోనం గోపిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : సోమవారం స్థానిక శాసనసభ్యుని క్యాంపు కార్యాలయంలో జగనన్న సంపూర్ణ గృహహక్కుపథకానికి సంబంధించి పోస్టర్ ను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ద్వారా సబ్సిడీతో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు నేడు ఆఇంటిపై సంపూర్ణ గృహహక్కును పొందేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చర్యలు తీసుకున్నారని అన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని బడుగు, బలహీన వర్గాలను, పేదలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్ రుణ మొత్తాన్ని బాగా తగ్గించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ 10 వేలు ,పట్టణాలలో రూ 15 వేలు, కార్పొరేషన్ల పరిధిలో రూ 20 వేల చొప్పున ప్రభుత్వానికి చెల్లించి ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇంటికి రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత ఆఇంటిపై లబ్ధిదారులు సొంత ఇంటి హక్కును పొందడమే కాకుండా ఆరిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో బ్యాంకులద్వారా రుణాలు కూడా పొందడానికి అవకాశం ఉందని అన్నారు. నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల బడుగు, బలహీన వర్గాల, పేదలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ప్రతిపక్షాలు లబ్ధిదారులను తప్పుదోవ పట్టించడానికి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలకు మేలుచేసే విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజీపడే ప్రసక్తేలేదని అన్నారు. ఈఏడాది చివరినెల డిసెంబర్ 20 వ తేదీవరకు మాత్రమే ఈపథకం అమలులో ఉంటుందని 21వ తేదీన రిజిస్టర్ చేసిన దస్తావేజులను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. 2014 సంవత్సరానికి ముందు జరిగిన ఏకకాల పరిష్కారంలో అప్పటి ప్రభుత్వాలు కేవలం ఇళ్ల రుణాలకు సంబంధించి వడ్డీ మాత్రమే మాఫీచేయడం జరిగిందని అన్నారు . దీంతో ఇళ్లకు సంబంధించిన పత్రాలు మాత్రం ప్రభుత్వం వద్దనే ఉండి లబ్ధిదారులకు ఇంటిపై సొంత హక్కు లేకుండా ఉండేదని అన్నారు .కానీ నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి లబ్ధిదారులకు అవకాశం కల్పించారు కాబట్టి వన్ టైం సెటిల్మెంట్ లో ఇళ్లకు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, తాసిల్దార్ ఏవి రమణరావు, హౌసింగ్ డిఈ బి వెంకటరమణ, హౌసింగ్ ఏఈ సాంబశివరావు, దిరుసుమర్రు గ్రామ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్ కొల్లి ప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రాజు, తోట భోగయ్య తదితరులు పాల్గొన్నారు .

## రామనపూడి రైతులకు వెంటనే రహదారి ఏర్పాటు చేయాండి: జనసేన నాయకులు బూరగడ్డ



గుడివాడ : గుడివాడ రూరల్ మండలం రామునపూడి గ్రామంలో రాహదారి లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పంట నశనం అవుతుందన్ని వెంటనే రాహదారి నిర్మించి రైతులను అదుకోవలని జనసేన గుడివాడ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం గుడివాడ రూరల్ మండలం జనసేన నాయకులు ఇంటూరి గజేంద్ర ఆధ్వర్యంలో రామనపుడి గ్రామంలోని 500 ఎకరాల ఆయకట్టు ఉన్న రహదారి అధ్వన్నపరిస్థితుల్లో ఉండడం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ రామనపూడి రైతులు పండించిన పంటను పంటపోలం నుండి తీసుకురావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. డోంక రోడ్డు పూర్తిగా ద్వంసం అవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతురన్నారు. వెంటనే డోంకరోడ్డును తాత్కలికంగా నిర్మించలని కోరతు సచివాలయంలోని పంచాయతీ సెక్రెటరీకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొందమాల గంగాదర్, మీరాషరీఫ్, లక్ష్మీకాంత్, ప్రసాద్, రామునపూడి గ్రామ రైతులు మసిముక్కు నాగభూషణం, వీర్రాజు, పార్వతి పాల్గొన్నారు.

## గన్నవరం నియోజకవర్గంలో దొంగల హల్ చల్



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 29:గన్నవరం నియోజకవర్గం లోవరున దొంగతనాలతో దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. హనుమాన్ జంక్షన్ , గన్నవరంలో అలయాల్లో నగలు , హుండి ద్విచక్రవాహనాలు చోరీకు పాల్పడుతూ దొంగలు పోలీసులకు సవాల్ విసిరుతున్నారు.తాజాగా ఈరోజు గన్నవరం భక్తాంజనేయ స్వామి ఆలయంలో భారీ చోరీ.ఆంజనేయ స్వామి విగ్రహంపై ఉన్న ఆభరణాలును సైతం దొంగలించి వెళ్లిన దొంగలు సమాచారం అందుకున్న గన్నవరం పోలీసులు, సిసిఎస్ , క్లూస్ టీమ్ రంగంలోకి దిగారు సుమారు 4 కాసులు బంగారం, 13 కేజీల వెండి ని దొంగిలించిన దుండగులు ఈస్ట్ జోన్ ఏసిపి విజయపాల్ , గన్నవరం సిఐ శివాజీ దేవస్థానాన్ని పరిశీలించారు. హనుమాన్ జంక్షన్ లో వైకాపా నాయకులు, బాపులపాడు ఉప సర్పంచి దుట్టా శివన్నారాయణ నివాసంలో ఆదివారం అర్ధరాత్రి దోపిడీకు దొంగల యత్నం. దుట్టా శివన్నారాయణ అప్రమత్తతో పరారైన దుండగులు గత కొన్ని రోజులుగా హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో దొంగలు సంచారం అధికమైంది. ఆర్టీసీ బస్టాండ్ ఎదురు రోడ్డు బైక్ పై వచ్చి ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలో గొలుసులు తెచ్చుకుపోయారు .వీరవల్లీ లో రెండు విష్ణు , వినాయక స్వామి , దేవస్థానాల్లో హుండిలు చోరీలకు పాల్పడ్డారువీటితో పాటు రోజురోజుకి ద్విచక్రవాహనాలు దొంగతనాలు అధికమైయ్యాయి. గత కొన్ని రోజుల క్రితం జంక్షన్ రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్ చోరీ కి గురైంది. ఈ మధ్య కాలంలో హనుమాన్ జంక్షన్ ప్రాంతం జర్నలిస్టుల ద్విచక్రవాహనాలనే దొంగలు టార్గెట్ చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం అంకంబాబు రిపోర్టర్ హనుమాన్ జంక్షన్ పోలీసు సబ్ కంట్రోల్ రూమ్ వెనుక సందులో ఉంచిన ద్విచక్రవాహనాన్ని దొంగలించారు. మరో రిపోర్టర్ కోట సురేష్ ద్విచక్రవాహనం చోరీకి గురైంది కొన్ని నెలలు తర్వాత నిరీక్షణ అనంతరం బైక్ దొరికింది. నిన్న రిపోర్టర్ రాజా స్కూటీ చోరీ కి గురైంది. ఆసమయంలో రాజా కుమార్తె గుర్తించటం అప్రమత్తంమై కుటుంబ సభ్యులు వెతుకులాట మొదలు పెట్టగా కెయస్ టాకిస్ వద్ద ఉంచారు. ఈ కొన్ని సంఘటనలు ఉదాహరణ మాత్రమే. కొన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఉన్న పనిచేయటం లేదు.

## చిరస్మరణీయుడు విశ్వనాథపల్లి సోమ సుందర్ రావు

### మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : శివారు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడిచడంతో పాటు పేద వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వారి అభివృద్ధి కోసం పనిచేసిన విశ్వనాథపల్లి సోమ సుందర్ రావు అజిత్ సింగ్ నగర్ ప్రాంత ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ వెంకట రమణారావు కొనియాడారు.కొత్తపల్లి సోమ సుందర్ రావు విశ్వనాథపల్లి సోమ సుందర్ రావు 19వ వర్ధంతి కార్యక్రమం అజిత్ సింగ్ నగర్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో సోమవారం జరిగింది.సోమ సుందర్ రావు చిత్రపటానికి గోగుల రమణరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.మా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కు అత్యంత సన్నిహితులైన సోమ సుందర్ రావు అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.సోమ సుందర్ రావు పేరును అజిత్ సింగ్ నగర్ లో గ్రంథాలయానికి ఏర్పాటు చేయాలని కోరారు.టిఎన్టియుసి ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి విశ్వనాథపల్లి బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేల్పుల చంద్రరావు ,జోసఫ్, చింతపల్లి ఏసేబు, పల్లె ప్రకాష్ ,లోక్ సుందర్ ,సోమ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త మీద వేస్తున్న పన్ను రద్దు చేయాలి: సిపిఐ డిమాండ్




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: సిపిఐ అజిత్ సింగ్ నగర్ క్రిష్ణ హోటల్ సెంటర్ లో చెత్త మీద వేస్తున్న పన్ను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కామ్రేడ్ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రజలకు నోటీసు ఇవ్వకుండా రసీదులు లేకుండా పన్ను వసూలు చేయడమేమిటని ప్రశ్నించారు, కరోనా కష్టాలు నుండి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతుండగా ప్రజల నెత్తిన భారం వేయడం దారుణమని అన్నారు,కార్యవర్గ సభ్యులు కే వి భాస్కరరావు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి పన్ను కట్టకపోతే పథకాలన్నీ రద్దు చేస్తామని అని బెదిరిస్తున్నారు ,పారిశుద్ధ్య అధికారులు డబ్బులు కట్టకపోతే చెత్త ను సేకరించమని చెప్పడం సరికాదని, పైపుల రోడ్డు నుంచి కండ్రిక వరకు రోడ్డు మొత్తం గుంతల మయం వల్ల వాహనదారులు పడిపోయి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి వాటి మీద శ్రద్ధ చూపించండి లేకపోతే ప్రజాందోళన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు ఎల్ శివకుమార్ ,ఎస్కె సుభాని, కె ఆదినారాయణ మరియు పి.రాములు ,ఎం గురునాథం, సీహెచ్ గురవయ్య ,కే రాములు, నాగరాజు, రవి రమణమ్మ, శంకరమ్మ, కెవి నిర్మల రాజ్యలక్ష్మి , నాగుర్ బి, సత్యవతి మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో నూతనంగా 02 కేసులు నమోదు - ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో 02 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా కేసులు 02 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. పామర్రులో 01, గుడ్లవల్లేరులో 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## 'ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన'(పీఎంజీకేఏవై) పథకాన్ని మరో ఆరు నెలలు పొడిగించండి



గుంటూరు, నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ మహమ్మారితో ఏర్పడిన లాక్‌డౌన్ వల్ల ఇబ్బందిపడుతున్న దేశ ప్రజానీకానికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన పథకాన్ని మరో ఆరునెలలు పొడిగించాలని కోరుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేస్తూ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం ఓ లేఖ రాసారు. కోవిడ్ మహమ్మారి ప్రభావంతో ప్రభావితమైన కోట్లాది కుటుంబాల ఆహార భద్రత కోసం ఈ పథకం ఎంతో ఉపయోగపడిందని ఎంపీ పేర్కొన్నారు. మొత్తం 4దశల కింద రూ.2లక్షల కోట్లకు పైగా ఖర్చుతో 500టన్నులకు పైగా మంచి ధాన్యాన్ని రాష్ట్రాలకు కేటాయించబడ్డాయని, ప్రస్తుతం ఈ పథకం యొక్క 4వ దశ నవంబర్ 30,2021 నాటికి ముగుస్తుందని, ఇంక ఈ పథకాన్ని మరింత పొడిగించడంలేదని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కానీ, కోవిడ్ పరిస్థితులు కొద్దిగా అదుపులోకి వచ్చినప్పటికీ గత ప్రభావాలు నిరుపేద కుటుంబాల జీవానోపాధిపై ఉన్నాయని, కొన్ని నివేదికలు గత ఏడాది జీడీపీ సంకోచం.. కోట్లాది మందిని పేదరికంలోకి నెట్టివేసి ఉండవచ్చని అంచనా వేస్తేన్నట్లు తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ తర్వాత కొన్ని రంగాలు బలంగా పుంజుకున్నప్పటికీ, గ్రామీణ భారతదేశంలోని అనేక రంగాల అభివృద్ధిని మాత్రం మహమ్మారి ముందు స్థాయిని క్షుణ్ణంగా వివరించలేక పోతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎంతో మందికి ఆహార భద్రత కల్పిస్తున్న.. ఈ పథకం యొక్క గడువును మరో ఆరు నెలలు అనగా మే, 2022 చివరి వరకు పొడిగించాలని, ఈ విషయాన్ని వ్యక్తిగతంగా పరిగణలోకి తీసుకుని పరిశీలించాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖలో విన్నవించారు.

# సంపూర్ణ గృహ హక్కుపై అవగాహన కల్పించండి




నత్తెనపల్లి, నవంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం తో ఇంటిపై లబ్ధిదారులకు పూర్తిస్థాయి హక్కులు లభిస్తాయని..దీనిపై వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే అంబటి రాంబాబు కోరారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసే గృహాలు రుణం/రాయితీలతో నిర్మాణం జరుగుతుందని..అందువల్ల వారికి సంపూర్ణ హక్కులు లభించేవి కావని.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్టైమ్ సెటిల్మెంట్ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. లబ్ధిదారులను చైతన్యం చేసే బాధ్యత వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఆర్ పి లు, కౌన్సిలర్లపై ఉందని స్పష్టం చేశారు. పేద వర్గాల నుంచి బలవంతంగా చేసే పరిస్థితి లేదని.., వారిని చైతన్యపరిచి ఈ పథకం యొక్క లాభాలను వారికి వివరించాలన్నారు. వారు చెల్లించాల్సిన మొత్తం ప్రభుత్వం విధించిన రుసుము కంటే తక్కువగా ఉంటే పాత బకాయినే చెల్లించి పూర్తి హక్కులు పొందవచ్చన్నారు. గతంలో గృహాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే 7 శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేదని.. ఈ పథకంలో భాగంగా స్థానిక సచివాలయంలోనే ఉచితంగా రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు. ని గ్రామాలు పట్టణాలు హౌసింగ్ ఏఈ సుబ్బారావు మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వంతో ఇప్పటివరకు నిర్మించిన 852 నివాసాలు అన్నారు వీటిలో 102 మంది లబ్ధిదారులు ఇప్పటికే నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు.

కౌన్సిల్ కు తెలియకుండా పనులు చేయవద్దు

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో చర్చించకుండా, సభ్యులకు తెలియజేయకుండా ప్రభుత్వ కార్యక్రమాలను పథకాలను వార్డుల్లో నిర్వహించవద్దని కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, సదనం సత్యవాణి తదితరులు పేర్కొన్నారు. వార్డులో పందుల పెంపకం పై అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, మూడు నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కరించలేదని, ఇలాగైతే వార్డులో ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని కౌన్సిలర్ సత్యవాణి ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎన్ని మొక్కలు నాటారు..? ఎక్కడ నాటారు.? కౌన్సిల్ సభ్యులకు తెలియజేయడం లేదని ప్రశ్నించారు. సమావేశం దృష్టికి తీసుకు రాకుండా కౌన్సిలర్లను భాగం స్వామ్యం చేయకుండా మున్సిపాలిటీలో మొక్కలు ఎలా నాటారని ప్రశ్నించారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావు స్పందిస్తూ 2200 మొక్కలు వచ్చాయని వాటిని సచివాలయాలకు అందించామని, అక్కడినుంచి ప్రజలకు పంపిణీ చేశామన్నారు. పందులు, కోతులు, కుక్కలను పట్టి వాటిని దూరంగా వదిలి వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కౌన్సిలర్ మేరీ గ్రేస్ సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్, రామావత్ కోటేశ్వరరావు నాయక్, అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రెండో రోజుకి చేరిన సిపిఎం మహాసభ



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 29:బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో రెండో రోజుకు చేరిన సిపిఎం మహాసభ మహిళ అభివృద్ధి కి తూట్లు పొడిచే విధంగా వైయస్సార్ అభయాస్తం ఫించన్లు సంబంధించిన కొట్లాది రూపాయలు దొడ్డిదారిన ప్రభుత్వ ఖజానాకు మళ్లించారని సిపిఎం రాష్ట్ర నాయకులు చిగురపాటి బాబురావు అన్నారు. కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ కాకాని కల్యాణ మండపంలో ద్వితీయ మహాసభలు రెండోవ రోజు కొనసాగుతున్నాయి. సభకు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబురావు , వెంకటేశ్వరరావు , ఉమామహేశ్వరరావు , జిల్లా కార్యదర్శి రఘు , నరసింహారావు , బేతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైకాపా ,టిడిపి లు బీజేపీ పై వెంతక వైఖరి అనుసరించటం వల్లే మన హక్కులు సాధించుకోలేకపోతున్నామని బాబురావు అన్నారు. బిజేపి తన స్వార్థం కోసం ప్రాంతీయ పార్టీల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటుదన్నారు. వైకాపా అధికారంలోకి రాకముందు పాదయాత్ర లో సంక్షేమ పథకాలు బ్రహ్మండగా అమలు చేస్తామని మాటలు చెప్పి నేడు నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చిందన్నారు. 5 రాష్ట్రాల్లో ఎన్నికల ఉన్నాయని ఉద్దేశంతో ప్రధాని నరేంద్రమోదీ 3 రైతు నల్ల చట్టాలు ఉపసంహరించుకుంటామని ప్రకటించారని , రైతుల నుంచి మోసం చేయాలని ప్రయత్నం చేస్తే పశ్చిమ బెంగాల్ గతి పడుతుందని బాబురావు విమర్శించారు.

# జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం వన్ టైం సెటిల్మెంట్




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 29: లబ్దిదారులు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఒన్ టైమ్ సెటిల్మెంట్) సద్వినియోగం చేసుకోవాలి. ఇళ్లు నిర్మించుకునే ప్రతి లబ్దిదారునికి స్టీలు, సిమ్మెంట్, ఇసుకను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నాం. స్పందన ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది.. యంపీడీవో వెంకటరమణగుడివాడ రూరల్, (మల్లాయపాలెం) నవంబరు,29.- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు (ఓటీఎస్) పథకాన్నిలబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని యంపీడీవో ఏ.వెంకటరమణ అన్నారు. గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం గ్రామ సచివాలయంలో సోమవారం జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ఒన్ టైమ్ సెటిల్మెంట్(ఓటీఎస్), స్పందన, సిటిజన్ అవుట్రీచ్ కార్యక్రమాల పై యంపీడీవో వెంకటరమణ, హౌసింగ్ డీఈ రామోజీనాయక్, సచివాలయ సిబ్బందితో కలసి లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టరు వారి ఆదేశాలు మేరకు మండలంలో అన్ని గ్రామాల్లోని ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గతంలో మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నావారు గృహనిర్మాణ సంస్థలో బకాయిలతో సంబందం లేకుండా ప్రస్తుతం రూ. 10 వేలు సంబందిత సచివాలయంలో చెల్లిస్తే ఎంత బకాయిఉన్న రద్దు చేసి వారి పేరున ఇంటిని రిజిస్ట్రేషన్ చేయిఇవ్వడంతో పాటు శాశ్వత హక్కును కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు లో భాగంగా ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతిని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులందరికీ క్యాలండరీ విధానంలో అందిస్తుందన్నారు. సచివాలయ సిబ్బందితో ఈ రోజు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్దిదారుల నుంచి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అదేవిధంగా స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత సవుయంలోనే పరిష్కరిస్తున్నామన్నారు. గృహనిర్మాణ సంస్థ డీఈ రామోజీనాయక్ మాట్లాడుతూ గ్రామంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ఓటీఎస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు వేగవంతంగా ఇళ్లను నిర్మించుకోవాలని కోరారు. ఇళ్లు నిర్మించుకునే ప్రతి లబ్దిదారునికి స్టీలు, సిమ్మెంట్, ఇసుక, ఇతర మెటీరియల్ గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామని ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఆగస్టు మాసం వరకు ఇళ్ల నిర్మాణానికి సంబందించిన పేమెంట్లు అన్ని లబ్దిదారులఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఈడీ రామోజీనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామోజీ నాయక్, పంచాయతీ కార్యదర్శి అర్.వి కృష్ణ, స్థానిక ప్రతినిధులు, ఇళ్ల కాంట్రాక్టర్లు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## డా.చదలవాడను కలిసిన కోడెల శివరామ్



సత్తెనపల్లి, నవంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: బినరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబును సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు డా??కోడెల శివరామ్ నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురు పార్టీ విషయాలు చర్చించుకొని, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా??చదలవాడ అరవింద బాబు మాతృమూర్తి చదలవాడ ధనమ్మ మృతిపట్ల కోడెల శివరామ్ ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం నాదెండ్ల మండలం సాతులూరు గ్రామం లోని చదలవాడ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చదలవాడ ధనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇరువురు నేతలు నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో ఎస్సీ నాయకులు శ్యాం గారి కుమారుడు వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధముగా పట్టణంలోని స్థానిక ఐల బజార్ లో టీడీపీ మాజీ కౌన్సెలర్ తెల్ల శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, నరసరావుపేట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## పాత ఎడ్లంక వద్ద చెక్ పోస్ట్ పెట్టండి సారూ.. నదీతీర గ్రామాలను కాపాడండి



అవనిగడ్డనవంబరు29 ప్రజాపాలన ప్రతినిధి- అక్రమ ఇసుక తవ్వకాలకు అరికట్టేందుకు చెక్ పోస్ట్ పెట్టండి సారూ అంటూ అవనిగడ్డ ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు ఏ శ్రీనివాస రావు కి సోమవారం ఎడ్లంక గ్రామస్తుడు కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షుడు దోవా గోవర్ధన్ అర్జీ అందించారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామం కోస్టల్ రెగ్యులేషన్ జోన్ లో ఉన్నందున ఆ గ్రామం చుట్టు పక్కల ఎక్కడ అ ఏ విధమైన తవ్వకాలు జరగకూడదని సంబంధిత అధికార్నుల అలసత్వం వల్ల ఎడ్లంక గ్రామం పక్కన కృష్ణా నది పాయలనుండి రాత్రి పగలు యదేచ్ఛగా ట్రాక్టర్లు ఎడ్ల బండ్లుతో ఇసుక బుసక తవ్వకాలజరుపడం జరుగుతుందని ఈ తవ్వకాల కారణంగా కృష్ణానది తీర గ్రామాలు వరదలు వచ్చినప్పుడు వందలాది ఎకరాల భూమి పదుల సంఖ్యలో నివాసాలు నదిలో కలిసిపోతున్నాయని సోమవారం స్పందన కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. గౌరవ జిల్లా కలెక్టర్ ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ లో నది పక్క గ్రామాల ప్రజలు నది నుండి ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఆ పంచాయతీ కార్యదర్శి లేఖల అనుమతితో వారి సొంత అవసరాలకు మాత్రమే ఉచితంగా ఎడ్లబండితో ఇసుక బుసక తోలుకోవచ్చని ఆదేశాలు ఇచ్చి ఉన్నారని అదే కారణంగా చూపించి పలువురు రాజకీయ నాయకులు గ్రామస్తులు చట్ట వ్యతిరేకంగా తవ్వకాలు కొనసాగిస్తున్నారని గ్రామానికి ముప్పు తీసుకువస్తున్నారని వివరించారు. కలెక్టర్ వార్ను ఇచ్చిన ఉచిత ఇసుక విధానం గెజిట్ నోటిఫికేషన్ లో అవనిగడ్డ మండలంలోని పాత ఎడ్లలంక గ్రామం ఆ లిస్టులో లేదని అయినను ఎడ్లంక గ్రామం నుండి ఇసుక బుసక తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి అని అంతా తెలసిన ఏ ఒక్కరు ఈ అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదని అందువల్ల లంక గ్రామాలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు వచ్చాయని తెలిపారు. నదిలో అక్రమ ఇసుక బుసుక తవ్వకాలను అరికట్టే బాధ్యత ప్రభుత్వం ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఇచ్చిందని అందువల్ల ఈ తవ్వకాలను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కచ్చితంగా నిలిపివేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు అంతేకాకుండా అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు ఎడ్లలంక గ్రామంలో వెంటనే చెక్పోస్టు ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ మైనింగ్ అధికారులు కూడా ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని వారి గ్రామాన్ని నదిలో కలిసిపోకుండా రక్షించాలని కోరారు.

## చెకుముకి టెస్టులో జిల్లా స్థాయిలో మొదటిస్థానం సాధించడం గర్వకారణం: ఎమ్మెల్యే విడదల రజిని



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లాస్థాయి పోటీల్లో గణపవరం గ్రామానికి చెందిన విద్యార్థులు మొదటి స్థానం సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే విడదల రజిని సంతోషం వ్యక్తంచేశారు. గణపవరం గ్రామంలోని కెల్లంపల్లి భద్రాచలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామ, మండల, జిల్లా స్థాయిలు దాటుకుని చెకుముకి పోటీల్లో మొదటి స్థానం సాధించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 93 టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొనగా గణపవరం కేపీజెడ్‌పీహెచ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి తొలిస్థానం దక్కించుకున్నారు. సత్తా చాటిన విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, గణపవరం గ్రామ నాయకులు సోమవారం ఎమ్మెల్యేను కలిశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సాధించిన విజయం గురించి వివరించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎంత మెరుగ్గా పనిచేస్తున్నారో చెప్పడానికి ఈ ఫలితమే నిదర్శనమని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యారంగంలో పెనుమార్పులు తీసుకొచ్చామని తెలిపారు. అమ్మఒడి, నాడునేడు, ఆంగ్ల మాధ్యమం, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద తదితర పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఈ పథకాలన్నీ పేద విద్యార్థుల చదువుకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు చంద్రకాంత్ గుప్త, నాగయశ్వంత్, నిహారికారెడ్డిలకు ఎమ్మెల్యే విద్యార్థులకు అభినందనలు తెలిపారు. చదువుల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, గణపవరం సొసైటీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు తులం సుధాకర్, పిల్లి సాగర్‌బాబు, షేక్ ఆదం వలి, విద్యాకమిటీ చైర్మన్ సూరా శంకరరెడ్డి, విద్యాకమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ, సైన్స్ మాస్టర్ వై.శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## మైనర్ బాలిక వివాహాన్ని నిలువరించిన గన్నవరం పోలీసులు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 29:గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో ఒక మైనర్ బాలిక కు వివాహ సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం రావడం తో గన్నవరం పోలీసులు చొరవ తీసుకొని వివాహాన్ని నిలువరించడం జరిగినది. ముస్తాబాద గ్రామానికి చెందిన వేము కోటేశ్వరరా రావు కుమారుడు, వేము సి కుమార్, వయసు 27 సం. లు నకు దూరపు బంధువుల అమ్మాయిని ఇచ్చి వివాహం చేయుటకు సన్నహములు జరుగుతున్నట్లు, సదరు పెండ్లి కుమార్తె మైనర్ ఏనట్లు సమాచారం రావడం తో గన్నవరం పోలీసులు సిడబ్ల్యుసి వారికి కూడా సమాచారం అందించి, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి. వివాహ ప్రయత్నాలను విరమింప చేశారు. మరియూ వారి తల్లి దండ్రులనుండి, తగు బారోసా వ్రాత పూరవాక్యముగా తీసుకోవడం జరిగినది.

## ఘనంగా పడిపూజ మహొత్సవం



కంచికచర్ల నవంబర్29ప్రజాపాలనప్రతినిధి:అంగ రం గవైభవంగా వేల సంఖ్యలో మాలధారణ స్వాములతో అత్యంత వైభవంగా శ్రీ కేరళా గురు స్వామి తాంత్రిక శేష్ట బ్రహ్మ శ్రీ కె పద్మనాభన్ నంబూద్రి పప్పస్వామి, చే తుల మీదుగా, అయ్యప్ప సేవా సమితి మరియు ఆలయ ధర్మకర్తలు గద్దె ప్రసాద్ పావని ఆధ్వర్యంలో ప డిపూజ మహొత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శివ సాయి క్షేత్రం లో అయ్యప్ప స్వామిదేవాలయం లో మాలధారణ స్వాములు తో కలిసి ఉదయం నుం డి వివిధ రకాల పండ్లు తో అభిషేకం, హెూమం పుష్పా లు పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మ ధ్యాహ్నం మాలధారణ స్వాములతో పట్టణ పురవీధు ల్లో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలతో నగర సం కీర్తన పేటతుళ్ళు అడుతు ఊరేగింపు అంగరంగవై భ వంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పా టు చేసిన అగ్నిగుండం లో మాలధారణ స్వాములు స్వామియే శరణమయ్యప్ప అంటు మలమలలాడే ఎర్రటి నిప్పుల్లో స్వాములు నడవడం జరిగింది. భారీ సెట్టింగులతో కనులు మిరుమిట్లు గొలిపే లైటింగ్ తో వివిధ రకాల పుష్పాలతో పడి పూజా మండపం అ లంకరించడం జరిగినది. అనంతరం పడిపూజ మ హొత్సవం వైభవంగా ప్రారంభమయ్యాయి .(రేపల్లె) ఈదుముడి శ్రీనివాస గురుస్వామి ఆధ్వర్యంలో దేవ తా మూర్తుల పాటలు పాడుతూ అయ్యప్ప స్వాములు తన్మయత్వం తో నృత్యం చేసారు. వర్షపు జల్లులు మధ్య మాలధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున అయ్యప్ప శరణ ఘోష చేస్తూ చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా పడిపూజ మహొత్సవంలో పాల్గొ న్నారు. పడిపూజ మహొత్సవం అనంతరం మాల ధా రణ స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్ప లకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అయ్యప్ప సేవా సమితి,ఆలయ ధర్మకర్తలు గద్దె ప్రసాద్ పావని,ఆలయ అర్చకులు శ్రీ కె పద్మనా భన్ నంబూద్రి పప్పస్వామి వారు ప్రత్యేక ఏర్పాట్లు చే శారు. మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని వారుతెలియజేశారు.

## క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేసిన కమీషనర్



నందిగామ నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి:ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినా దంతో సోమవారం నందిగామ నగర పంచాయతీ క మిషనర్ వారి ద్వారా క్లాత్ బ్యాగ్స్ అనుమోలు పార్థ సారథి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామిరెడ్డి శ్రీధర్ మరియు మున్సిపల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.



## తన్నీరు కుటుంబానికి పరామర్శ

జగ్గయ్యపేట నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:కెడి సిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తల్లిగా రై న అన్నపూర్ణమ్మ ఇటీవల కాలంలో మృతి చెందా రు. సోమవారం పట్టణంలో వారి నివాసానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి ర మేష్ బాబు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, అన్న పూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళు లర్పించారు.

## తెలుగు దేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు: కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-తెలుగు దేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు అని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి వర్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు అయన చెన్నెలరాయుడు గత 15రోజులు క్రితం బైక్ యాక్సిడెంట్ అయంది.అందుకు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వచ్చి చెన్నెలరాయుడు ని పర్మశించారు. ఆయన ఆరోగ్యం విషయం, అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేఖరుల సమావేశంలో కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అప్పుల పాలు అయంది. రాష్ట్రం లో ప్రాజెక్టులు నిలబడి పోయాయి. కర్నులు జిల్లా లో వేదావతి, గుండ్రేవుల, తుంగభద్ర కాలువ పైపులైన్, ఆర్డి యస్ కుడి కాలువ, ప్రాజెక్టులు నిలబడి పోయాయి. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు అని అన్నారు. తెలుగు దేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వం 14,15ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళించడంతో రాష్ట్రం సర్పంచ్ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ యంపిపి కెవి కృష్ణ రెడ్డి,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ పరమేశ్వర రెడ్డి, టీడీపీ జిల్లాకార్యదర్శి ప్రభాకర్ నాయుడు, మాజీ వైస్ యంపిపి కుర్వ బుడ్డప్ప, జిల్లా సాంస్కృతిక విభాగ జిల్లా కార్యదర్శి కౌలుట్లయ్య, సాగునీటీ సంఘం అధ్యక్షులు దరగలమాబు, , అడ్వకేట్లు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్,ఎన్ వి బాబునాయుడు, హరికృష్ణ, ఎర్ర బాడు శ్రీనివాసులు, పిల్లిగుండ్ల రాముడు, రాఘవేంద్ర నాయుడు, గంజిహాళ్ళి పెద్ద లక్ష్మనా, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మాజీ సర్పంచ్ పి రంగముని, టౌన్ కార్యదర్శి యూనుస్, ఎస్ ఎన్ మాబువలి, డి మాబు, టోఫి సుభాన్, షేక్ షావలి, చిట్యాల మునెప్ప, కలపారి రంగముని, గుండెకాయ చిన్న రంగన్న, బతకన్న, పులకుర్తి ఉరుకుందు, అలువాల ఓబులేష్,హమలి యూనియన్ సభ్యులు అగ్రీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన అయ్యప్పస్వామి పడిపూజ



కావలి నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని గాయిత్రినగర్ మహేంద్ర లేఅవుట్ ఫ్లాట్స్ దగ్గర కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం 10గంటల నుంచి 1గంటవరకు అయ్యప్పస్వామి అంబలం పడిపూజ భక్తి శ్రద్ధలతో గురు అయ్యప్ప శరణాలతో మణికంఠ స్వామికి అయ్యప్ప పూజలు గురుస్వాములు శివయ్య, గోవింద, భవాని, స్వాములు మాలలు ధరించిన స్వాములు అందరు అయ్యప్పస్వామి భజనలు వైభవంగా మహేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజలలో భక్తులతో భజనలు వైభవంగా జరిగాయి. తర్వాత అన్నదాన కార్యక్రమాలు, తీర్ధ ప్రసాదాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. పెద్ద ఎత్తున ఈపూజలలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జనిగర్ల మహేంద్ర యాదవ్ అయ్యప్పస్వామి పూజలు వైభవంగా నిర్వహిస్తూ పేద అయ్యప్ప భక్తులను తన స్వంత ఖర్చులతో శభరిమల్కె యాత్రకు తీసుకెళ్ళి వారికి దర్శనభాగ్యంకలిగిస్తుంటారు. ఈవిధంగా ఆధ్యాత్మికంగా పేద, ధనికి తారతమ్యం లేకుండా వైభవంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కావలి పట్టణంలోని సీనియర్ వైసిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి యూనివర్సిటీ బాడ్మింటన్ సింగిల్స్ లో ప్రతిభ



కావలి :నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి :విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర కళాశాలల బాడ్మింటన్ సింగిల్స్ పోటీలలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి సీహెచ్ .సాయి చందు మొదటి స్థానం సాధించాడు. తద్వారా డిసెంబర్ నెల 5వ తేదిన %ఖూ% యూనివర్సిటీ లో జరిగే అంతర్ యూనివర్సిటీ స్థాయి పోటీలో పాల్గొనటం జరుగుతుంద ని కళాశాల కరస్పాండెంట్ డా. బెజవాడ రవి కుమార్ తెలిపారు. డైరెక్టర్ పి. జానకిరామ్ , ప్రిన్సిపాల్ పి.వి. రావు విద్యార్థిని అభినందించారు. మా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతో పాటు క్రీడలను కూడా సమానంగా ప్రోత్సహించడం వలన యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం మరియు ఫిజికల్ డైరెక్టర్స్ .తిరుపాల్, రవి మరియు అధ్యాపక సిబ్బంది విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షునిగా చింతిరాల మీరయ్య మాదిగ



గుంటూరు, నవంబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా చింతిరాల మీరయ్య మాదిగ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గుంటూరులోని అంబేద్కర్ భవన్ లో సోమవారం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా నరసరావుపేటకు చెందిన మీరయ్య మాదిగను ఎన్నుకున్నా ట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ ఎస్ చేపట్టబోయే ఉద్యమాలలో చురుకుగా పాల్గొని, సమస్త బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జాతి అభ్యమములో పోరాడాలని ఎస్సీ వర్గీకరణ సాధనకు అలుపెరుగని పోరాటం చేయాలని, గుంటూరు జిల్లాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఇచ్చారని ఉద్యమానికి ముందుండి నడిపిస్తానని గుంటూరు జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఎస్ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోతానని అన్నారు.గుంటూరు జిల్లా నాయకులతో కార్యకర్తలతో తో కలిసి పని చేస్తానని, ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ మాదిగ కు , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లూరు గిరిజన కాలనీలో పర్యటించిన ఆర్డిఓ శీనా నాయక్



బిట్రగుంట నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి :బోగోలు మండలం తాళ్లూరు గిరిజన కాలని లో సోమవారం కావాలి ఆర్డీవో శ్రీను నాయక్ సందర్శించారు . నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు కాలనీలో ఉన్న 23 గృహాల్లో వర్షపు నీరు చేరిందని ఓ మహిళ బాధితులు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి బోగోలు తహసీల్దార్ మరియు కావలి ఆర్డిఓ సమాచారం అందించారు. ఆదివారం రాత్రి సమాచారం అందుకున్న బోగోలు తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఎంపీడీవో నాసర్ రెడ్డి తదితర మండల అధికారులు గ్రామానికి వెళ్లి పరిశీలించారు కాలనీలో నివాసం ఉంటున్న వారిని పునరావాస కేంద్రం గా గ్రామ పాఠశాల లోకి తరలించారు. సోమవారం ఆర్డిఓ పరిశీలించి కాలనీలో నివాసముంటున్న వారందరికీ జగనన్న, పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో రెండో విడత కింద ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు .వర్షాలు తగ్గే అంతవరకు పునరావాస కేంద్రం లోనే ఉండాలని ఆయన సూచించారు. మండలంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు. వాతావరణ సూచన మేరకు మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆర్డీవో వెంట తాళ్లూరు విఆర్వో దొరసాని తాళ్లూరు సర్పంచ్ ఎస్సీ ఎస్టీ దళిత సంఘాల సంరక్షణ సమితి అధ్యక్షుడు ఎస్ మళ్ళీ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఎంఈఓను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్




గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతున్న మండల విద్యాధికారిని సస్పెండ్ చేయరా అని జిల్లా ఉన్నతాధికారులను ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న ప్రశ్నించారు.ఎంఈఓ తీరుకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మాట్లాడుతూ ఎంఈఓ ఆగడాలకు అంతులేకుండా పోయిందని,అవినీతిపైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎర్రబాడు గ్రామంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగా లేదని ఫిర్యాదు చేస్తే భోజనం బాగుందంటూ పత్రికా ప్రకటన ఇవ్వడాన్ని ఎస్ఎఫ్ఐగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.అక్కడ పనిచేస్తున్న వంట ఏజన్సీపై చర్యలు తీసుకోకుండా వారిని పొగడటం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అందరికి అర్థం అయిందని తెలిపారు.వంట ఏజెన్సీతో ఎంఈఓ కుమ్మక్కయ్యారనే విషయం ఆయనే రుజువు చేశారన్నారు.ఇన్ని ఆధారాలు బయటపడుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. వెంటనే ఎంఈఓ చేసిన అవినీతిపై విచారణ చేసి,వెంటనే సస్పెండ్ చేసి వెంటనే విద్యార్థుల నాణ్యమైన భోజనం అందించాలని ,విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందికుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, వీరాంజనేయ, జై కృష్ణ, ఫాయజ్, ఖాజా, మనోజ్, దస్తగిరి, కృష్ణ విజయరాజు, రవి, కిరణ్ కుమార్, రామ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నేరస్తులు అరెస్ట్



పొన్నూరు, నవంబర్29 (ప్రజా పాలన ప్రతినిధి) : హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కేసులో నిందితులను పొన్నూరు అర్బన్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచినట్లు పోలీసులు విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని నేతాజీ నగర్ కు చెందిన షేక్ మహానిషా ఆగస్టు 6 వ తేదీన అత్తగారింటిలో పిప్స్ వచ్చి మంచం పై నుంచి క్రింద పడినట్లు,కింద పడ్డ ఆహానిషాను పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడ వైద్యులు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించి నట్లు తెలిపారు.మృతురాలు తల్లి తన బిడ్డది అనుమానస్పద మృతి అని పొన్నూరు పోలీస్ స్టేషన్ లో రిపోర్టు ఇచ్చిందని పోలీసులు తెలిపారు.సదరు ఫిర్యాదుపై అర్బన్ సిఐ శరత్ బాబు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మెడికల్ రిపోర్ట్స్ ప్రకారం మహానిషా ఊపిరి ఆడకుండా శ్వాస స్తంభించి నందు వల్లనే చనిపోయినట్లుగా కేసుని మార్పు చేసి నమోదు చేశారు.దర్యాప్తులో మహానిషను ఆమె మామ షేక్ ఖాజావలి, అత్త షేక్ షాహినా, అత్త పెద్ద తమ్ముడు షేక్ షాజహాన్ గుంటూరు నల్లచెరువుకు చెందిన షేక్ బషీర్ అనే వ్యక్తితో తో కలసి కుట్ర పన్నారు.

ఈ క్రమములో షేక్ బషీర్ మిగతా ముగ్గరి ప్రోద్బలం తో ది 6.08.2021 వ తేదిన మధ్యాహ్నం సుమారు 3 గం సమయములో మహానిష ఆమె అత్తమామల ఇంట్లోని బెడ్ రూమ్ లో మంచం మిద నిద్రపోతుండగా షేక్ బషీర్ అను అతను ఆమె ముఖం,గొంతు మెడ మీద దిండు ను గట్టిగ అదిమిపట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపినట్లుగా విచారణ లో తెలిసినందున, సదరు పై నలుగురిని పొన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ పి శరత్ ది 28.11.2021 వ తేదిన అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించడమైనదన్నారు.ఈ కేసు ఛేదించడంలో ప్రతిభ చూపిన సిబ్బందిని బాపట్ల డిఎస్పీ అభినందించినారు.

## డిబిఎస్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో సాఫ్ట్ స్కిల్స్‌పై విద్యార్థులతో వర్క్ షాప్



కావలి నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో సాఫ్ట్ స్కిల్స్‌పై విద్యార్థిని విద్యార్థులతో వర్క్‌షాపును ఉద్యోగ సాధనకు ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి ప్రతినిధి మిత్ర సోమవారం నిర్వహించారు. ఈ వర్క్‌షాపు సోమవారం నుంచి శనివారం వరకు జరుగుతుందని ఈ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించే ఈవర్క్‌షాప్‌లో శిక్షకులు శరత్, తపశ్వి, గౌతమ్‌లు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈసందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ బాలసురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశ్యంతో ఈశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిని ప్రతి విద్యార్థి వినియోగించుకొని మంచి నైపుణ్యాన్ని పొందాలని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, శిక్షకులు పాల్గొన్నారు.

## పోలవరం నేషనల్ ప్రాజెక్ట్ కొరకు ప్రార్థించిన ఎన్సిసి



నందిగామ 29నవంబర్ ప్రజా పాలన ప్రతినిధి:నేషన ల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ ఆధ్వర్యంలో పోలవరం జాతీయ నీటి పారుదల ప్రాజెక్టును నేషనల్ క్రిస్టియన్ కౌన్సిలర్ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు దర్శించారు.ప్రత్యేక ఆహ్వాని తులైన డాక్టర్ కొలకలూరి శాం పాల్ జాతీయ ప్రాజెక్ట కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కేంద్ర ప్రభు త్వం నుండి రావాల్సిన నిధులు జాప్యం లేకుండా రా వాలని, ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయా లని, లక్షల ఎకరాలు సాగు చేయబడాలని తద్వారా లక్షల మంది ప్రజలు లబ్ధి పొందాలని ప్రార్థించారు.పో లవరం ప్రాజెక్టును దర్శించి ప్రార్థించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెవ మనోజ్ బాబు రాష్ట్ర కోఆర్డినేట ర్ తిమోతి రాజు రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు సాక్షి బాబు పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ఎ.డి వి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బ్రెన్హామ్, కార్యవర్గ స భ్యు లు బిషప్ జోసఫ్, ప్రభాకర్, మాణిక్యాలరావు తదిత రులు ఉన్నారు.

## లైఫ్ కేర్ న్యూట్రిషన్ సెంటర్" ను ప్రారంభించినఎమ్మె ల్యే మొండితోక జగన్



నందిగామ నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలోని రిలయన్స్ మార్ట్ ఎదురుగా నూతనంగా ఏ ర్పాటు చేసిన "లైఫ్ కేర్ న్యూట్రిషన్ సెంటర్" ను శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు,అనంతరం నిర్వాహకులకు శుభాకాం క్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం...



బిట్రగుంట నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రమైన బోగోలులోని శిరిడి సాయిబాబా మందిరం లో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు.కరోనా నిబంధనల మేరకు వందల సంఖ్యలో దంపతులు పాల్గొని ఈ వ్రతాన్ని ఆచరించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు అనంతరం సాయి బాబా ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి సేవకులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియో గంచేసుకోవాలి:ప్రభుత్వవిప్ సామినేనిఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:రైతు లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చే సుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాస నసభ్యులు సామినేని ఉ దయభాను అన్నారు.సోమ వారం జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో గల రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి ర మేష్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుభరోసా కేంద్రం వద్ద ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందన్నారు. రైతులు మిల్లర్లపై ఆధారపడకుండా ఆ యా గ్రామాల్లోని ఆర్‌బికె లోని ధాన్యం కొనుగోలు కేం ద్రంలో విక్రయించుకోవచ్చునన్నారు. ప్రభుత్వం ఎ గ్రేడ్ రకం ధాన్యం ఒక క్వింటా (100 కిలోలు) రూ.1960, కామన్ రకం ధాన్యం క్వింటా రూ.1940 కనీస మద్ద తు ధర ప్రకటించిందన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభను జయప్రదం చేయండి: ఎంఆర్‌పిఎస్



కావలి నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి : ఎస్సి రిజర్వేషన్‌ల వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో డిసెంబర్ 14వ తేదీన ఢిల్లీలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను జయప్రదం చేయాలని విద్యార్థులను సమీకరించే నిమిత్తం సోమవారం కావలి అరుందతీయ వాడలో కరపత్ర ఆవిష్కరణను రాష్ట్ర ఉపాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు అక్కిలిగుంట ఏసుమాదిగ, కరపత్ర ఆవిష్కరణను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణకు సుప్రీం కోర్టు ద్వారా చట్ట భద్రత కల్పించే విధంగా పూర్తిస్థాయి ధర్మాసనం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా మాదిగ విద్యార్థులు జాతీయ మహాసభను ఢిల్లీలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# పుష్ప చివరి స్టెప్ మొదలయ్యింది



అల్లు అర్జున్.. సుకుమార్ ల కాంబోలో రూపొందుతున్న పుష్ప సినిమా విడుదల తేదీ దగ్గర పడింది. అయినా ఇంకా షూటింగ్ ను దర్శకుడు పూర్తి చేయలేదు. ఒక వైపు సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహిస్తూనే మరో వైపు బన్నీ మరియు సమంతలపై ఐటెం సాంగ్ ను మొదలు పెట్టాడు. నేటి నుండి ఆరంభం అయిన ఐటెం సాంగ్ షూటింగ్ ను నాలుగు లేదా అయిదు రోజుల్లోనే పూర్తి చేయబోతున్నారు. సమంత మరియు బన్నీ లపై ఈ ఐటెం సాంగ్ ను చిత్రీకరిస్తున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం బాలీవుడ్ స్టార్ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య ఆధ్వర్యంలో ఈ ఐటెం సాంగ్ ను చిత్రీకరిస్తున్నారు. ఐటెం సాంగ్ పై అంచనాలు భారీగా ఉన్న నేపథ్యంలో దేవి శ్రీ ప్రసాద్ మంచి మాస్ బీట్స్ ను ఇవ్వడం జరిగిందట.గణేష్ ఆచార్య చాలా స్పెషల్ మాస్ స్టెప్పులను ఈ పాట కోసం కంపోజ్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. సమంత కాస్త హాట్ గానే ఈ పాటలో కనిపించబోతుంది. అల్లు అర్జున్ మరియు సమంత లు కలిసి ఇంతకు ముందు సినిమాల్లో నటించారు. కాని మొదటి సారి బన్నీ కి జోడీగా ఐటెం సాంగ్ లో సామ్ నటించింది. పైగా వివాహ బంధానికి వీడ్కోలు పలికిన తర్వాత సమంత చేస్తున్న ఐటెం సాంగ్ ఇది. కనుక ఈ పాట చాలా స్పెషల్ గా ఉంటుందని అంటున్నారు. సమంత మరియు బన్నీల మాస్ స్టెప్పులతో పాటు మంచి బ్యాక్ గ్రౌండ్ ఇంకా భారీ ఎత్తున సైడ్ డాన్సర్స్ కూడా ఉంటారని అంటున్నారు. ఈ సినిమాను తెలుగు తో పాటు సౌత్ లో అన్ని భాషల్లో మరియు ఉత్తరాదిన కూడా విడుదల చేయబోతున్నారు. అన్ని భాషల్లో కూడా ఆకట్టుకునే కథ తో ఈ సినిమా తెరకెక్కినట్లుగా చెబుతున్నారు. ఇక హీరోయిన్ గా రష్మిక మందన్నా నటించగా కీలక పాత్రలో సునీల్ మరియు ఫాహద్ ఫాజిల్ లు నటించారు. మరో సారి సుకుమార్ చాలా నమ్మకం పెట్టుకుని అనసూయకు కీలక పాత్రను ఇచ్చాడు. ఆ పాత్రను అనసూయ రంగమ్మత్త పాత్రకు ఎలా అయితే న్యాయం చేసిందో ఈ పాత్రకు కూడా న్యాయం చేసినట్లుగానే ఫస్ట్ లుక్ తర్వాత అనిపిస్తుంది. సినిమా భారీ టెక్నికల్ వ్యాల్యూస్ మరియు స్టార్ కాస్టింగ్ తో రూపొందిన నేపథ్యంలో అంచనాలు పీక్స్ లో ఉండి మంచి బిజినెస్ జరుగుతోంది. బన్నీ కెరీర్ లో అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిన సినిమా గా ఇదే నిలిచే అవకాశం ఉంది. విడుదల తర్వాత వసూళ్ల విషయంలో కూడా పుష్ప నే టాప్ లో వుంటుందనే నమ్మకం అంతా వ్యక్తం చేస్తున్నారు.

# అప్పు నా పక్కనే ఉన్నట్లుగా అనిపిస్తుంది



కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్ కుమార్ చనిపోయి నెల రోజులు అవుతుంది. ఇప్పటికి కూడా అభిమానులు ఆయన మరణ వార్త జీర్ణించుకోలేక పోతున్నారు. పునీత్ పేరు ప్రస్థావన వచ్చినా.. ఆయన సినిమాలు టీవీలో వచ్చినా కూడా అభిమానులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.పునీత్ ను ఇంత చిన్న వయసులో కోల్పోవాల్సి వచ్చినందుకు ప్రతి ఒక్కరు బాధ పడుతున్నారు. వారి కుటుంబ సభ్యుల మాదిరిగా కన్నడ సినీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులు గడుస్తున్నా ఆ బాధ ఏమాత్రం తగ్గడం లేదు. అభిమానులే అలా ఉంటే ఇక కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. పునీత్ రాజ్ కుమార్ సోదరుడు శివరాజ్ కుమార్ తాజాగా ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఆ సందర్బంగా శివ రాజ్ కుమార్ ఎమోషనల్ అయ్యారు. సాదారణంగానే ఆయన చాలా ఎమోషనల్ అంటూ ఉంటారు. అలాంటిది తమ్ముడి మరణ వార్తను ఆయన తట్టుకోలేక పోయాడు. తమ్ముడితో ఉన్న అనుబంధంను గుర్తు చేసుకుంటూ ఎడుస్తూనే ఉన్నాడు. తాజా ఇంటర్వ్యూలో మరోసారి శివ రాజ్ కుమార్ కన్నీరు పెట్టుకున్నాడు.తమ్ముడు తన పక్కనే నిలబడి ఉన్నట్లుగా... తనతో ఏదో మాట్లాడుతున్నట్లుగా అనిపిస్తుంది. నా తమ్ముడు ఈ లోకంను వదిలి వెళ్లాడు అంటే నమ్మాలనిపించడం లేదని ఎమోషనల్ అయ్యాడు. శివ రాజ్ కుమార్ మాట్లాడిన ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పునీత్ రాజ్ కుమార్ మరియు శివ రాజ్ కుమార్ లు ఇద్దరికి కూడా కన్నడంతో పాటు సౌత్ భాషల అన్నింటిలో కూడా గుర్తింపు ఉంది. శివ రాజ్ కుమార్ తెలుగు లో ఒక సినిమాను చేయడం జరిగింది. ఇక పునీత్ రాజ్ కుమార్ నటించిన పలు సినిమాలు తెలుగు లో విడుదల అయ్యాయి. చివరి సినిమా ఏకంగా థియేటర్ రిలీజ్ అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ముందు ముందు మరిన్ని సినిమాలను పునీత్ రాజ్ కుమార్ తీసుకు రావాలనుకున్నాడు. కాని అనూహ్యంగా ఇలా జరిగింది. ఆయన తెలుగు అభిమానులు కూడా ఈ పరిణామంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖులు పలువురు పునీత్ రాజ్ కుమార్ కు శ్రద్దాంజలి ఘటించేందుకు గాను బెంగళూరు వెళ్లిన విషయం తెల్సిందే.

# భీమ్లా నాయక్ లో నట కిరీటి



పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందుతున్న భీమ్లా నాయక్ విడుదలకు సిద్దం అవుతోంది. సంక్రాంతికి విడుదల కాబోతున్న ఈసినిమాలో కీలక పాత్రలో రానా కనిపించబోతున్న విషయం తెల్సిందే. పవన్ మరియు రానాల మద్య ఉండే సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయని.. ప్రతి ఒక్కరిని కూడా ఆకట్టుకునే విధంగా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. సినిమాలో పవన్ కు భార్య పాత్రలో నిత్యా మీనన్ కనిపించబోతుంది.ఆమె లుక్ మరియు ఆమె పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. ఇక ఈ సినిమాలో చాలా కీలకమైన పాత్రలో రాజేంద్ర ప్రసాద్ కనిపించబోతున్నాడు. ఆయన ఈమద్య కాలంలో కమెడియన్ గా మంచి పాత్రలను దక్కించుకుని నవ్వించాడు. కాని భీమ్లా నాయక్ సినిమాలో మాత్రం ఆయన పాత్ర చాలా సీరియస్ గా ఉంటుందని యూనిట్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.ఇప్పటి వరకు రాజేంద్ర ప్రసాద్ నటించిన పాత్రలకు భీమ్లా నాయక్ సినిమాలోని పాత్ర కాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. భీమ్లా నాయక్ సినిమాలో పవన్ కళ్యాణ్ మరియు రానాలు ఇద్దరి పాత్రలు కూడా చాలా ఆవేశ పరులు. వారిద్దరితో కనెక్షన్ ఉండే కీలకమైన పాత్రలో రాజకీయ నాయకుడి పాత్ర లో రాజేంద్ర ప్రసాద్ కనిపించబోతున్నాడట.తెగ నవ్వించే రాజేంద్ర ప్రసాద్ ఈ సినిమాలో సీరియస్ లుక్ లో కనిపించబోతున్న నేపథ్యంలో ఆయన సినిమాలో కొత్తగా కనిపించే అవకాశం ఉంది. ఆయన అభిమానులు మరోసారి ఆయన నట విశ్వరూపంను చూస్తారని యూనిట్ వర్గాల వారు అంటున్నారు. భీమ్లా నాయక్ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్నట్లుగా సమాచారం అందుతోంది.

# ఆలియాభట్ పెళ్లి.. మళ్లీ వాయిదా?



బాలీవుడ్ ప్రేమపక్షులు రణబీర్ కపూర్, ఆలియాభట్‌ల పెళ్లి కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఎదురుచూసే కొద్దీ పెళ్లి వెనక్కి వెళ్తూనే ఉంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ డిసెంబర్‌లో ఈ జంట ఒకటి కావల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల వచ్చే ఏడాది ఏప్రిల్-మే నెలలో జరగనుందని బాలీవుడ్‌లో గుసగుసలు వినిపించాయి. అయితే మరోసారి ఈ జంట పెళ్లి వాయిదా పడిందని బాలీవుడ్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా సమాచారం ప్రకారం ఈ జంట పెళ్లి తంతును మరో ఏడాది వాయిదా వేశారని తెలుస్తోంది. బిజీ షెడ్యూల్స్, ఇతర కారణాలతో వచ్చే ఏడాది డిసెంబర్‌లో పెళ్లి డేట్ ఫిక్స్ చేసుకున్నారట ఆలియా - రణ్‌బీర్. అయితే ఇద్దరు కమిట్ అయిన సినిమాలు పూర్తి చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం ప్లాన్ చేస్తున్నారట. విదేశాల్లో పెళ్లి అంటే ముందు నుంచే ప్రణాళికలు ఉండాలి కాబట్టి.. అన్ని పనులు పూర్తి చేసి కొంత వెకేషన్ తీసుకుని ఆ తర్వాత పెళ్లి చేసుకోనున్నారట. పెళ్లి వాయిదాకు మరో కారణం కూడా ఉంది. ఆలియాభట్ - రణ్‌బీర్ కపూర్ ఇద్దరూ కలల భవంతి వచ్చే ఏడాది మధ్యలో పూర్తి అవుతుందట. అది పూర్తయ్యాక ఇద్దరూ వివాహబంధంతో ఒకటి కానున్నారని సమాచారం.

# ప్రేమలో విఫలమైన కంగనా ..?



వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచే నటి కంగనా రనౌత్. బాలీవుడ్ సెలెబ్రిటీలపై తరచు విమర్శలు చేస్తు ఉంటుంది. నెపోటిజంపై గొంతెత్తి పోరాడుతుంటుంది. సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను వెల్లడిస్తుంటుంది. “ భారత్‌కు స్వాతంత్ర్యం అనేది 2014లోనే లభించింది. 1947లో మనకు భిక్ష మాత్రమే లభించింది ” అని కంగన కొన్ని రోజుల క్రితం పేర్కొంది. దీంతో రాజకీయ నాయకులందరూ ఆమెను తీవ్రంగా విమర్శించడం మొదలుపెట్టారు. ఆమెకిచ్చిన పద్మ శ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తాజాగా ఇన్‌స్టాస్టోరీస్‌లో ఆమె ఒక పోస్ట్‌ను పెట్టింది. ఆ పోస్ట్ నెటిజన్ల దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తుంది. ఒక కవితను హిందీలో ఆమె రాసింది. “ నీ కోసమే నేను జీవించాను. కానీ, నువ్వు నాతో అన్యాయంగా ప్రవర్తించావు ” అని ఆమె రాసింది. ఆ కవిత సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండింగ్‌లో నిలిచింది. దీంతో ఆమె లవ్ కెరీర్‌కు బ్రేకులు పడ్డాయని బీ టౌన్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రేమలో విఫలమైనట్టు బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. ఈ పోస్ట్‌కు కొన్నిరోజుల ముందే “ నాకు తల్లి కావాలని ఉంది. నేను చేసుకోబోయే వాడిని మీ అందరికి పరిచయం చేస్తాను ” అని కంగనా రనౌత్ పేర్కొనడం గమనార్హం.

# ‘ఆర్‌ఆర్‌ఆర్’ ట్రైలర్ వచ్చే తేదీ ఖరారు



టాలీవుడ్ పవరేంటో మరోసారి ప్రపంచానికి చాటేలా దర్శకధీరుడు రాజమౌళి రూపొందించిన చిత్రం ‘ఆర్‌ఆర్‌ఆర్’. భారీ మల్టీస్టారర్‌గా రూపొందిన ఈ పాన్ ఇండియన్ మూవీ 7 జనవరి, 2022న విడుదల కాబోతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను డిసెంబర్ 3న విడుదల చేయబోతున్నట్లుగా చిత్రయూనిట్ ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన టీజర్స్, పాటలు.. సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చగా.. ట్రైలర్ ఎప్పుడెప్పుడు వదులుతారా? అని ప్రేక్షకలోకం అంతా ఎదురుచూస్తోంది. వారి ఎదురుచూపులను గమనించిన రాజమౌళి.. దీనికోసం ఎక్కువ టైమ్ తీసుకోకుండానే విడుదల తేదీని ప్రకటించారు. చిత్ర ట్రైలర్‌ను డిసెంబర్ 3వ తేదీన విడుదల చేయబోతున్నట్లుగా.. రాజమౌళితో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌లు సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు.



# బెస్ట్ యాక్టర్ ధనుష్

తమిళ స్టార్ హీరో ధనుష్ మరో ప్రతిష్ఠాత్మక అవార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఆయన నటించిన ‘అసురన్’ సినిమాకిగాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యాడు. గోవాలో జరిగిన ‘ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా’తో పాటూ ‘బ్రిక్స్ ఫిల్మ్ ఫెస్టివల్’ కూడా నిర్వహించటం జరిగింది. అందులో ఉత్తమ నటుడిగా ధనుష్ పురస్కారం దక్కించుకున్నాడు. బ్రిక్స్ అంటే... బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా దేశాల కూటమి. అంతర్జాతీయంగా ఎంతో కీలకమైన ‘బ్రిక్స్’ తాము ఏటా నిర్వహించే ఫిల్మ్ ఫెస్టివల్‌ని ఈ సారి గోవాలో జరిపింది. అందులో తమ సినిమా ‘అసురన్’కిగానూ ఉత్తమ నటుడు అవార్డ్ లభించినట్టు ధనుష్ ట్విట్టర్‌లో తెలిపాడు. “ఇదొక అత్యుత్తమ గౌరవం” అని ఆయన పేర్కొన్నాడు. గతంలో, ‘అసురన్’ సినిమాకే ధనుష్ జాతీయ ఉత్తమ నటుడు అవార్డ్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే చిత్రానికిగానూ ‘బ్రిక్స్’ అంతర్జాతీయ అవార్డ్ లభించటం విశేషమనే చెప్పాలి...






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com